VISALAANDHRA VIJAYAWADA Phone No 376

విశాలాంధ్ర

4 పేజీలు 6 సమాచారాలు రిజిస్టర్డు నెం. 193

సంపుటి 8] విజయవాడ • ఏప్రిల్ 11 1959 • శనివారం [సంచిక 2

ఆహ్వానము

మారుతి సినిమా

పాలకొల్లు

11.4.59 ప్రారంభోత్సవం — ఉ॥ 10 గంటలకు

ప్రారంభకులు: శ్రీ జి. కామరాజు బి. కామ్:

(మేనేజింగ్ డైరెక్టర్ • పూర్ణాపిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్. విజయవాడ)

ప్రత్యేకాహ్వానములు పంపుటకు వ్యవధి లేనందున, సినీప్రపంచసహృదయులు దయతో విచ్చేసి నాచే యొసంగు సత్కారములగైకొని నన్నాశీర్వదింపప్రార్థన.

విధేయుడు,

చుండూరి వెంకటనారాయణరావు. ప్రొప్రయిటర్.

ప్రభుత్వోద్యోగులు సమాధానాలిచ్చుకునే గడువు పొడిగింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 10

ప్రభుత్వోద్యోగులు చేతన సంఘనివేదికలోని కొత్తస్కేళ్ళను ఎంచుకుంటారో, లేక ప్రస్తుతమున్న స్కేళ్ళనే ఎంచుకుంటారో, తమ నిర్ణయాన్ని ఏప్రిల్ 15 వ తేదీకి తెలియజేయాలంటూ లోగడ పెట్టిన గడువును ఈనెల సెలాఖరు వరకు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. (వి. వి.)

స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించాలి

కాంగ్రెసు పార్లమెంటరీ వ్యవహారాల సభలో ప్రసంగిస్తూ శ్రీ ఫెర్హాట్ అబ్బాస్ విజ్ఞప్తి

లక్ష్యసిద్ధి వరకు తమ పోరాటం సాగుతూనే ఉంటుందని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

అల్జీరియా స్వతంత్ర ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తించేట్లుగా చేయాల్సిందని పార్లమెంటు సభ్యులకూ, భారత ప్రజలకూ అల్జీరియా ప్రధాని శ్రీ ఫెర్హాట్ అబ్బాస్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ వ్యవహారాల సంఘంతో అల్జీరియా ప్రధాని అబ్బాస్ ఇంకా ఈవిధంగా ఉపన్యసించారు.

"భారతదేశపు క్లిష్టపరిస్థితి మాకు తెలుసు ఏలా భారతదేశం నేడు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. అట్టిదేశం అల్జీరియా ప్రభుత్వాన్ని గుర్తించిందంటే మా కెంతో ప్రయోజనముంటుంది. మా స్వాతంత్ర్య పోరాటానికి నూతన శక్తిని ప్రసాదిస్తుంది.

భారతదేశం మా ప్రభుత్వాన్ని గుర్తించకపోవడం ఫ్రాన్సు కెంతో లాభంగా వుంది; ఈ అవకాశాన్ని తీసుకుని, ఫ్రాను అల్జీరియాలో తిరుగుబాటు శక్తులతో వ్యవహరిస్తున్నట్లుగానూ, ఇది జాతీయోద్యమం కాదన్నట్లుగా ఫ్రాన్సు ప్రపంచంలో చిత్రిస్తోంది."

కాబట్టి అల్జీరియా ప్రజల కష్టాలను గుర్తించి, భారతప్రజలు అన్ని విధాల తమకు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు సభ్యులడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, డీగాల్, తనను ఒక తిరుగుబాటు నాయకుడుగా కలుసుకో మన్నాడేగాని, అల్జీరియా ప్రజల నాయకుడుగా కాదని చెప్పాడు. తాను అల్జీరియా ప్రజలకు స్వతంత్రం తెచ్చే నాయకుడుగా కలుసుకుంటానని చెప్పానని అన్నారు.

గత 5 ఏండ్లలో మా ఫ్రెంచి సామ్రాజ్యవాదులు వేనకువేల అల్జీరియా జాతీయవాదులను చంపేశారు. అయినా లక్ష్యసిద్ధి సాధించేవరకూ తాము స్వాతంత్ర్యపోరాటాన్ని సాగిస్తామనీ తమకు అన్నిరకాల సహాయం కావాలనీ అన్నారు.

అల్జీరియా సమస్యపై నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

అల్జీరియా ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం గుర్తిస్తే అల్జీరియా పరిస్థితి పరిష్కారానికి పెద్దగా తోడ్పడుతుందని భారతప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

అల్జీరియా ప్రజలపైనను, అల్జీరియా స్వతంత్ర ప్రభుత్వంపైనను భారత ప్రభుత్వానికి సంపూర్ణ సానుభూతి ఉందని ఆయన అన్నారు.

కొద్ది కాలంగా అల్జీరియా ప్రజల పోరాటం సాగిస్తున్నారు. వారు అనేక దీక్షనష్టాలకు గురి అయ్యారు. ఎఫ్రాన్ అబ్బాస్ ప్రధానిగా ఉన్న అల్జీరియా ప్రభుత్వాన్ని అరబ్బు దేశాలు గుర్తించాయి. నిజానికి భారతదేశం అబ్బాస్ ప్రభుత్వాన్ని గుర్తిస్తే అల్జీరియా సమస్య పరిష్కారానికి ప్రముఖంగా తోడ్పడదని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత - పాకిస్తాన్ కాలువనీటి ఒప్పందం

కరాచీ, ఏప్రిల్ 7

కాలువనీటి పరిష్కారాన్నురించి భారత-పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన ఒప్పందం మునుపాయిదాను పరిశీలిస్తున్నామనీ పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

గతంలో చేసుకొన్న ఒప్పందాలనే ఇది పోలిఉంటుందనీ, ఈ ఒప్పందం తాత్కాలికమైనట్టిదేనని ఇందులవల ఏ ఒక్కటీ వారి హక్కులకు భంగం కాబోదనీ తెలియజేసింది. ఈ ఒప్పందంపై సంతకాలు జరిగినతరువాత ఈ సమస్యపై ఒక తుది ఒప్పందం జరగడానికి అది తోడ్పడవచ్చునని పాకిస్తాన్ తెలియజేసింది.

టిబెట్ సన్నాహక సంఘ సమావేశం

హాంకాంగ్, ఏప్రిల్ 9

సన్నాహక కమిటీ సమావేశం సందర్భంలో వచ్చిన పాంచన్‌లామా గౌరవార్థం లాసాలోని లామాలు, తదితర ప్రముఖులూ మొన్న గొప్ప విందు చేశారు.

సన్నాహక కమిటీ ఉపాధ్యక్షుడు చాంగ్ - కో - హువా ఈ విందులో ప్రసంగిస్తూ ఇటీవల జరిగిన తిరుగుబాటును ఖండించారు.

"మూర్ఖ పదవతేదీ టిబెట్ చరిత్రలో మరువరాని రోజు. విప్లవశక్తులకూ, విప్లవ ప్రతీఘాతకశక్తులకూ మధ్య సంఘర్షణ ప్రారంభమయిన దది. ఆరోజునే. ఒక పక్షం తన దేశానికి ద్రోహం తలపెట్టింది. రెండో పక్షం దేశశ్రేయస్సును కాపాడింది" అని ఆయన తన ప్రసంగంలో తెలిపారని 'నవచైనా' వార్తా సంస్థ ప్రకటించింది.

"టిబెట్‌లో చైనా కమ్యూనిస్టుపార్టీ మతాన్ని రద్దుచేశారట్లు తిరుగుబాటు దార్లు సిగ్గులేని ప్రచారానికి ఒడిగట్టారు"ని కూడా ఆయన ఖండించారు.

సిమెంటు ఫ్యాక్టరీ కార్మిక వివాదం

కార్మిక న్యాయస్థానానికి నివేదన

హైద్రాబాద్, ఏప్రిల్ 10

విజయవాడలోని ఆంధ్ర సిమెంటు కంపెనీ యజమానులు మూడువందల పైచిలుకు కార్మికుల్ని పనులనుండి తొలగించినందుకు కంపెనీ యజమానులకు, కార్మికులకధ్య తలెత్తిన వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మిక న్యాయస్థానానికి నివేదించింది.

సిర్పూరు పేపరుమిల్లు, కర్ సిల్కు మిల్లు కంపెనీ కార్మిక వివాదాన్ని కూడా ప్రభుత్వం కార్మిక న్యాయస్థానానికి నివేదించింది. (వి. వి).

ఢిల్లీ కార్పొరేషన్ మేయరుగా తిరిగి అరుణ అసఫాలీ ఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థిపై 9 ఓట్లు మెజారిటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ఢిల్లీ కార్పొరేషను మేయరుకై జరిగిన ఎన్నికల్లో, శ్రీమతి అరుణ అసఫాలీ, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శ్యామ నాథను ఓడించి మరోసారి మేయరుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీమతి అరుణ తిరిగి మేయరుగా ఎన్నుకోబడడం కాంగ్రెసుకు పెద్ద ఓటమి. క్రితం సంవత్సరము ఆమెను కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల బలపర్చాయి.

వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల్లోనూ ఒకే సంవత్సరం ఒక్కొక్క రాజకీయపార్టీ అభ్యర్థి మేయరుగా ఎన్నుకోబడే పద్ధతికై, కాంగ్రెసుతర పార్టీలు కాంగ్రెసుతో చివరి నిముషం వరకూ ప్రయత్నించాయి కాని కాంగ్రెసు ఆ సూత్రాన్ని నిరాకరించింది. అదీ గాక, అన్ని పార్టీలకూ యిష్టమైన స్వతంత్రుని ఎన్నుకునే సూచనను కూడా కాంగ్రెసు నిరాకరించింది. కార్పొరేషనులో కాంగ్రెసు పార్టీ ఎన్నికైనా సాధించాలంటే సుస్థిర మెజారిటీ ఉన్నపుడే సాధ్యమవుతుందని శ్రీమతి అరుణ ఢిల్లీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వర్మకు చెప్పింది. శ్రీమతి అరుణ మేయరు పదవిని దుర్వినియోగ పరుస్తోందనీ, కాంగ్రెసుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టికి సహాయం చేస్తోందనీ కాంగ్రెసువారు చేసిన ప్రచారాన్ని ఆమె ఖండించింది. ఆమెకు పోషణకై ఉత్తరు మార్గాలపై విశ్వాసముందని నీతులు చెబుతూ, పెద్ద కబుర్లు చెప్పే కాంగ్రెసుపార్టికి ఈ పద్ధతి తగదని ఆమె విమర్శించారు.

జనసంఘంవారు నిన్న టి వరకు అరుణ అసఫాలీని బలపరిచేందుకు ఒప్పుకోలేదు కాని చివరకు ఈ సంవత్సరం, అరుణా అసఫాలీ ఉండేట్లుగానూ, వచ్చే సంవత్సరం జనసంఘ అభ్యర్థి, ఆ తరువాతి సంవత్సరం [illegible] స్వతంత్ర అభ్యర్థి ఉండే పద్ధతికై జనసంఘం అరుణా అసఫాలీనిబలపర్చింది.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా అన్ని పార్టీలను సమీకరించి, కాంగ్రెసును ఓడించడంలో కమ్యూనిస్టుపార్టీ ప్రముఖ పాత్రను నిర్వహించింది.

ఢిల్లీ కార్పొరేషనులో బలాబలాలు: కాంగ్రెసుపార్టీ 84; జనసంఘం 27; కమ్యూనిస్టులు 7; ప్రోగ్రెసివ్ స్వతంత్రులు 10; స్వతంత్రులు 8.

అరుణ అసఫాలీకి 47 ఓట్లు కాంగ్రెసు అభ్యర్థికి 39 ఓట్లు వచ్చాయి.

డిప్యూటీ మేయరుగా, కాంగ్రెసు అభ్యర్థిపై జనసంఘ అభ్యర్థి 10 ఓట్లతో నెగ్గాడు.

వచ్చే సంవత్సరానికి డిప్యూటీ మేయరు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థికిచ్చేట్లుగా అంగీకారం కుదిరింది.

శ్రీ పిచ్చిరాజుగారి నిరాహారదీక్ష వాయిదా

విజయవాడ, ఏప్రిల్ 9

కొంతమంది బాధ్యతగల పౌరులు, ప్రభుత్వాధికారులు యిచ్చిన సూచనల దృష్ట్యా, ఆంధ్ర సిమెంటు కంపెనీ కార్మికుల కోర్కెల సాధనకోసం ఈనెల 10 వ తేదీనుండి నిరాహార దీక్ష పూనాలనుకున్న శ్రీ ఎస్. పిచ్చిరాజుగారిని ఈ నెల 18 వ తేదీకి తమ దీక్షను వాయిదా వేయవలసిందిగా కోరడానికి విజయవాడ సిమెంటు కంపెనీ పనివారలసంఘం కార్యాచరణ సమితి నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది.

సమితి నిర్ణయాన్ని దృష్టిలో పెట్టుకుని కార్మికసంఘం ప్రతినిధి ఒకరు శ్రీ పిచ్చిరాజుగారిని కలుసుకుని, కార్యాచరణ సమితి నిర్ణయాన్ని వారికి తెలిపారు. అంతట శ్రీ పిచ్చిరాజుగారు 18 వ తేదీ వరకు నిరాహార దీక్షను వాయిదా వేయడానికి అంగీకరించారు.

ఈనెల 7 వ తేదీ నుండి కార్మికులు సాగిస్తున్న నిరాహారదీక్ష ఇంకా కొనసాగుతూనే వుంది.

లోక్ సభనుండి సభ్యుని తొలగింపు

డిప్యూటి స్పీకర్ ఉత్తర్వు ధిక్కరించినందుకు సోషలిస్టు సభ్యునికి 7 రోజులు సస్పెన్షన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

లోక్‌సభ డిప్యూటి స్పీకరు ఆదేశం ధిక్కరించినందుకు, సోషలిస్టు సభ్యుడు శ్రీ అర్జున్‌సింగ్ బదూరియాను, లోక్‌సభ మార్షల్, కావలివాళ్ళ సహాయంచే బయటకు ఎత్తుకొని వెళ్ళాడు

శ్రీ బదూరియాను 7 రోజులపాటు లోక్‌సభనుండి సస్పెండుచేస్తూ స్పీకరు ప్రతిపాదించిన తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించిన తరువాత వెంటనే సభ వదలి వెళ్ళిపోవలసిందిగా బదూరియాను స్పీకరు ఆదేశించారు. డిప్టీ స్పీకరు ఆదేశాన్ని శ్రీ బదూరియా పాటించక నిరాకరించడంతో డిప్టీ స్పీకరు, మార్షల్‌ను పిలిపించారు.

రక్షణ పద్దుపై నేడు లోక్‌సభలో జరిగిన చర్చా సందర్భంలో తాను మాట్లాడి తీరాలని శ్రీ బదూరియా పట్టుపట్టారు. అధ్యక్షపీఠంలోనున్న డిప్టీ స్పీకరు సర్దార్ హుకుం సింగ్ అందుకనుగుణంగా తిండరేదు. తాను మాట్లాడి తీరవలసిందేనని శ్రీ బదూరియా మాటంచేయడంతో శ్రీ బదూరియాను 7 రోజులపాటు లోక్‌సభనుండి సస్పెండుచేస్తూ డిప్టీస్పీకరు ఒక తీర్మానం ప్రతిపాదించారు. తీర్మానానికి 184 మంది అనుకూలంగానూ, ఇద్దరు వ్యతిరేకంగానూ ఓటుచేశారు. తీర్మానం నెగ్గినట్లుడిప్టీస్పీకరు ప్రకటించి బదూరియాను బయటికి పోవలసిందిగా ఆజ్ఞాపించారు.

శ్రీ బదూరియా కంతమొత్తి "మీ మార్షల్‌ను పిలిపించండి. నేను మాత్రం సభవిడిచి వెళ్ళను" అని అన్నారు.

అందువై మార్షల్, లోక్‌సభ కావలి వాళ్ళిద్దరూ కలసి శ్రీ బదూరియాను ఎత్తుకొని బయటకు తీసుకొనివెళ్ళారు.

బదూరియాను బయటికి తీసుకొనివెళ్ళుతూన్న సమయంలో కాంగ్రెస్ సభ్యులూ, మరికొందరూ, "అధ్యక్షుని గౌరవానికి ఎనలు భంగం కలిగించదలచినా సభవారు అందుకనుమతించరు"అని బిగ్గరగా కేకలు వేశారు.

అక్కార్యాచరణం ప్రవర్తించినందుకు, లోక్‌సభను డిప్టీస్పీకరు బయటికి గెంటించడ [illegible] లోక్‌సభలో ఇంతవరకు జరుగలేదు. ఇదే మొదటి సారి

ఇది జరిగిన తరువాత కూడా సోషలిస్టుసభ్యుడు శ్రీ యాదవ్ కూడా బయటకి పొమ్మని స్పీకరు ఆజ్ఞించవలసి వచ్చింది శ్రీ యాదవ్ తనంతకు తానే బయటికి వెళ్ళిపోయారు

రక్షణ పద్దుపై తాముకూడా ప్రసంగించడానికి అవకాశమిస్తవలసిందిగా సోషలిస్టు సభ్యులు శ్రీ యాదవ్ బదూరియాగారలు పట్టుబట్టడంతో తగాదా ప్రారంభమయింది

పద్దుపై చర్చకు సమాధానమిస్తవలసిందిగా డిప్టీస్పీకరు రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కోరారు. అందువై సోషలిస్టు సభ్యులిద్దరూ లేచి "మాకు ఘోరమైన అన్యాయం జరుగుతోంది" అని ఎలుగెత్తి అన్నారు.

మా పట్ల వివక్షచూపుతున్నారు

మంత్రి మాట్లాడడానికి ఉపక్రమించ

(మిగతా 2 వ పేజీలో)

చెప్పారు.

అయితే తిరుగుబాటుదారులు మన్ను బయటికి పోనివ్వలేదు.

మార్చి 12 వ తేదీన నేను దలైలామాను తిరిగి చూశాను. అప్పుడాయన ఒక ఉన్నత సింహాసనంపై కూర్చొని ఉన్నారు. అప్పుడుకూడా ఎంతో ఆందోళనతో ఉన్నారు. ఒకచేతిపై తల పెట్టుకొని ఉన్నారు. వారి ముఖంకూడా బాగా వాడిపోయింది. ఆ యనచుట్టూ ఇరవై మందికిపైగా ఉన్నారు.

ఆ తరువాత దలైలామా తమ కాపు కపబడలేదు.

తిరుగుబాటుదారుల నిర్బంధంలో దలైలామా

ఆయనతోపాటు కొన్నాళ్ళు నిర్బంధానికి గురయిన ఉన్నత మతాధికారి వివరణ

హాంకాంగ్, ఏప్రిల్ 9

టిబెట్‌లో అపరబద్ధునిగా మన్నన లందుకుంటున్న కొద్దిమందిలో ఒకరయిన జాల్ ట్సోలిన్ ఇటీవల తన నివేదికకి ఇచ్చిన ఇంటర్వ్యూ పూర్తిపాఠాన్ని 'నవచైనా వార్తాసంస్థ' నేడు ప్రచురించింది. దలైలామా మరు గ్రంథాలు మొదలైన వాటిని చదివి వినిపించే ఉద్యోగిగా కూడా ఈయన ఉండేవారు. మార్చి పదవ తేదీనిలా సాలో తిరుగుబాటు చర్యలు ప్రారంభమయినవాడు చైనా ప్రజా సైనికదళాల అధిపతి అయిన జనరల్ టాన్ కువాన్ - పాన్, తాను దలైలామా కాసిన మెందటి ఉత్తరాన్ని ఈయన ద్వారానే పంపాడు. ఈయన చైనా బౌద్ధసంఘం టిబెట్ శాఖ ఉపాధ్యక్షుడు.

జనరల్ టాన్ బాబును, దలైలామా నివాసస్థానమయిన నోర్బు లింగా భవనంలో దలైలామాను అందజేశానని జాల్ ట్సోలిన్ తన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇంకా ఈ దిగువ విషయాలను ఆయన తెలియజేశారు:

ఆ తరువాత తిరుగుబాటుదారులు ఆ భవనంలో నన్ను బంధించారు. చైనా ప్రజాసైనికదళాలు అక్కడి తిరుగుబాటుదారులను హతమార్చిన తరువాతనే నేను విముక్తుడనయ్యాను

జనరల్ టాన్ బాబును పట్టుకొని ఆ భవనం వద్దకు కాపలాకి వానిగేట్లు మూసివేసి ఉండడం గమనించాను. టిబెటన్ సైన్యంలోని మొదటి రెజిమెంటు అక్కడ కాపలా ఉండడం కూడా చూచాను.

భవనం లోపలికి ప్రవేశించడానికి అనుమతికోసం నే నక్కడ మూడు నెలల మొదలుకొని అయిదు గంటల వరకు గంటన్నర సేపు కాచుకొని ఉండవలసి వచ్చింది.

గేటు దాటిన తరువాత కూడా అసలు భవనం వరకు దారి పొడుగునా సాయుధ తిరుగుబాటు సైనికులున్నారు.

కొలువు కూటమికి ఎడమ ప్రక్కన్న ఒక గదిలో దలైలామా ఉన్నారు ఆయన చాలా ఆందోళనతో వున్నట్లు కనిపించారు. ఒక కుర్చీమీద రెండు చేతులలోనూ తలను పట్టుకొని కూర్చున్నారు.

జారాకను ఆయనకు మనవిచేసుకున్నాను. చైనా సైన్యాధిపతిని కలుసుకున్న విషయం నివేదించాను. జనరల్ టాన్ బాబును ఆయనకు ఇచ్చాను.

ఆ ఉత్తరం చదువుకొని, ఎంతో విచారంతో, "మీరు (తిరుగుబాటు దారులు) ఇంతకా నా భద్రతకోసమే అని అంటున్నారు కాని నిజానికి మీరు నాకు చాలా ప్రమాదం తెచ్చిపెడుతున్నారు" అని అన్నారు. చైనా సైన్యాధిపతిదగ్గిర తిరిగి వెళ్ళేధైర్యం ఉందా అని నన్ను డిగారు. తన స్థితినీ, నోర్బులింగా భవనం లోనూ, చెలరేగా మారిన విషయాలను చైనా సేనాధిపతికి, వివరించమని కోరారు.

మద్రాసు రాష్ట్ర కాలేజీలలో బోధనాభాషగా తమిళం

వచ్చే జులైలో ఒక కళాశాలలో ప్రారంభం

మద్రాసు, ఏప్రిల్ 8

మద్రాసు రాష్ట్రంలోని కాలేజీల్లో బోధనాభాష ఇంగ్లీషు నుండి తమిళభాషకు మార్చే ప్రయత్నం ప్రారంభించదలచామని మద్రాసు విద్యామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రకటించారు.

వచ్చే జులైలో ప్రయోగాత్మకచర్యగా మొదట ఒక కాలేజీలో తమిళం బోధనాభాషగా ప్రవేశపెట్టి అందు కవసరమైన ప్రయత్నాలన్నీ చేయగలరని ఆయన చెప్పారు.

తమిళభాష అభివృద్ధికీ, పరిశోధనకూ సంబంధించిన కమిటీ సమావేశం నేడుదయం జరిగింది. కాలేజీలలో తమిళాన్ని బోధనాభాషగా ప్రవేశపెట్టేందుకు తయారు చేయబడిన ముసాయిదా పథకాన్ని గురించి కమిటీ సమావేశంలో చర్చించారు.

విద్యామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, 1968-64 సంవత్సరంలో బి. యే కోర్సు రాష్ట్రంలోని అన్ని కాలేజీలలోనూ తమిళంలోనే బోధించ బడుతుందన్నారు.

ఇందుకు అవసరమైన ఆర్థికమును తమిళ సంవత్సరాదినాడు ప్రభుత్వం జారీ చేస్తుందనికూడా ఆయన అన్నారు.

నేపాల్‌లో యాసైడ్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు డాక్టర్ కే పి. సింగ్ పార్లమెంటు ఎన్నికల్లో వోడిపోయారు.

ఢిల్లీలో అల్జీరియా ప్రధాని అబ్బాస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధానమంత్రి శ్రీ ఫెర్హాట్ అబ్బాస్ నేడుదయం ఇక్కడికి విచ్చేశారు.

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడైన ఫెర్హాట్ అబ్బాస్ మన దేశంలో ఒక వారంరోజులపాటు వుండటానికి వచ్చారు.

విమానాశ్రయంవద్ద అల్జీరియా ప్రధాన మంత్రికి కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టువాదుల నాయకులు స్వాగతం యిచ్చారు.

ఫెర్హాట్ అబ్బాస్‌తోపాటు అల్జీరియా పాంథిక వ్యవహారాలమంత్రి శ్రీ బి. యస్. బెడా, మంత్రివర్గ కార్యదర్శి శ్రీ బెన్‌యహియా కూడా వచ్చారు ఫెర్హాట్ దుభాషీ స్వారామాట్లాడుతూ భారత ప్రజలతోనూ, భారత రాజకీయ పార్టీల నాయకులతోనూ సంబంధాలు పెట్టుకోవడమే తమ కాక లక్ష్యమని తెలిపారు.

దేశ సరిహద్దుల నతిక్రమించిన వారిని సైన్యా లెదుర్కొంటాయి

రక్షణశాఖపద్దులపైచర్చకుసమాధానమిస్తూ శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

"ఎవరైనా భారతదేశ సరిహద్దులను అతిక్రమించేటంత తెలివి తక్కువ వుంటే. మన సైన్యాలు వారిని శాయశక్తులా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నాయి" అని రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడు లోక్‌సభలో రక్షణ పద్దుపై చర్చకు సమాధానం చెప్పుతూ ఉద్ఘాటించారు.

మంత్రి ప్రసంగం తరువాత రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన 8 వందల కోట్ల రూపాయల పద్దులను లోక్‌సభ ఆమోదించింది. ప్రతిపక్ష సభ్యులు తమకోత తీర్మానాలన్నిటినీ ఉపసంహరించుకొన్నారు.

రక్షణశాఖవ్యయంలో ఈసంవత్సరం 25 కోట్ల కోత వున్నందుకు ఆందోళన వెలిబుచ్చిన సభ్యులకు రక్షణమంత్రి సమాధానం చెప్పుతూ యిలాఅన్నారు:

"మనదేశరక్షణ, రక్షణకై మనదేశం ఎంత ఖర్చు భరించగలదన్న విషయమూ ఈ రెండూ ప్రభుత్వ దృష్టిలో ఉన్నాయి. వాస్తవదృష్టితో ఈ సమస్యను పరిశీలిస్తున్నాము."

రక్షణ పరిశ్రమల్లోనూ, సైన్యంలోనూ, ఇతోధికంగా సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగిస్తున్నందువల్ల, కొన్ని వస్తువులను పూర్వం కన్న ఎక్కువ పర్యాయాలు వినియోగించగలుగు తున్నందువల్లనూ, వ్యయం తగ్గించుకో గలిగామని శ్రీ మీనన్ అన్నారు.

పాకిస్తాన్ నుండి భారతదేశానికి ఎర్పడిన సైనిక ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి భారతదేశం ఎంతవరకు సిద్ధంగా ఉన్నదని ప్రశ్నించిన వారికి శ్రీ మీనన్ ఇలా సమాధానమిచ్చారు. "భారతదేశం భౌతికంగానూ, నైతికంగానూ, ఆయుధోత్పత్తి పోటీలో పాల్గొనే స్థితిలోలేదు. ఒకవేళ పుట్టి వుత్పత్తియయ్యే ప్రతి ఆయుధానికి ఇక్కడ అలాంటి ఆయుధాన్ని ఉత్పత్తి చేయగలమని అనుకోవడం పొరపాటు" తగాదాలను, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలనే కాని యుద్ధం ద్వారా కాదని శ్రీ మీనన్ కొట్టి చెప్పారు.

అనేకమంది సైనికోద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వకుండ తొక్కిపెట్టారని శ్రీ సత్యనారాయణ్ చేసిన ఆరోపణను ప్రస్తావించి ఇలా సమాధానమిచ్చారు: "మన సైన్యం సమర్థవంతంగా పనిచేయాలంటే ఇంకా కొంతమందిని తొక్కిపెట్టడం అవసరం.

"35 మంది వుద్యోగులు ప్రమోషన్‌కు అర్హులని పైఅధికారులు నిర్ణయించారనుకోండి. పైఉద్యోగాలలో 15 ఖాలీ మాత్రమే వున్నప్పుడు ఆ 35 మందిలో మేలయినవారిని ఎన్నుకోక తప్పదు. కాబట్టి రక్షణ సిబ్బందిలో ఈ తొక్కిపెట్టడమనేది సర్వసాధారణంగా జరిగేది"

"మేజరు" పదవి వరకు సీనియారిటీని బట్టి ప్రమోషన్లుంటాయనీ, ఆ తరువాత సామర్థ్యాన్ని పట్టి ప్రమోషన్లు జరుగుతాయనీ మంత్రిగారన్నారు.

కర్నల్, ఆపైగల ఉద్యోగుల ప్రమోషన్‌ల విషయంలో సైనిక కేంద్ర కార్యాలయంవారు, అవసరమయితే, రక్షణ మంత్రికూడా పరిశీలిస్తాడని శ్రీ మీనన్ చెప్పడించారు.

మనదేశరక్షణ సేనమన సైన్యంలోని ఉన్నతాధికారులకు మనం అప్పజెప్పుతున్నప్పుడు, కొంతమంది ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో వారి నిజాయితీని శంకించడం అవివేకమని అన్నారు.

సైన్యంలోని క్రింది ఉద్యోగుల పరిస్థితి కొంత బాగుపరచడానికి రక్షణ శాఖ అనేక చర్యలను తీసుకొన్నదని, రెండవ పే కమిషన్ నివేదిక ప్రకటించబడినప్పుడు, రక్షణ సిబ్బంది జీతభత్యం విషయంలోకూడా తదనుగుణంగా కొన్ని మార్పులు చేయవలసి వుంటుందని అన్నారు.

సైనికోద్యోగుల కుటుంబాన్ని ఎడబాసి దూరప్రాంతాలలో వుండవలసి వచ్చినపుడు వారికి ప్రత్యేకంగా అలవెన్సు ఇవ్వాలని కొందరు కోరిన విషయం ప్రస్తావిస్తూ, సివిలియన్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇవ్వగలిగిన సౌకర్యాలనుకూడ ఈ సందర్భంలో గమనించడం అవసరమన్నారు. మన దేశం ఆర్థికంగా అభివృద్ధిచెందినప్పుడు ఈ సౌకర్యాలన్ని సైనికోద్యోగులకు ఇవ్వగలం. కాని ఇప్పుడే ఇవన్ని ఇవ్వాలంటే మన జాతీయ దాయం తో ఇందుకే వ్యయంకాగలదు అని శ్రీ మీనన్ అన్నారు.

పౌర సైన్యం

పౌర సైన్యం ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకొన్నదని, ఇది అనేక ప్రాంతాలలో సైనిక దళాల బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నదని అన్నారు. కాని దేశంలోని అన్ని వర్గాలవారు, ఈ పౌర సైన్యంలో చేరే రోజులింకా అట్టే దగ్గరలో లేవ అన్నారు.

రక్షణశాఖలోని సాంకేతికసంస్థలకు, సైనిక దళాలకు మధ్య పని సమన్వయం చేయగలుగుతున్నామన్నారు.

దేశంలోని ఆయుధ కర్మాగారాలను గురించి క్రింది వివరాలిచ్చారు.

"1958 - 59 లో ఇవి 20 కోట్ల విలువగల మందుగుండూ ఉత్పత్తి చేశాయి. 1963 లో వీటి వుత్పత్తివిలువ 35 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఈ కర్మాగారాల్లో ఉత్పత్తి ఖర్చులనుగూడా కొంతవరకు తగ్గించ గలిగాం

(మిగతా 2 వ పేజీలో)

విశాలాంధ్ర
శనివారం 11-4-1959

బోధనాభాష

మహాదాశయాలను ప్రకటిస్తే చాలదు. వాటిని అమలు జరపడానికి అవసరమైన విజ్ఞాన నేత్తలను, సాంకేతిక నిపుణులను పెద్ద సంఖ్యలో తయారు చేసుకోవాలి. కాని నేడు మన దేశంలో ఉన్నత విద్య, సాంకేతిక విద్య అభ్యసించుచున్నది ప్రాంతీయ భాషల్లోకాదు. పరాయి భాషలోనే. అందు వలననే మనశక్తి సామర్థ్యాలకు కూడా అనేక పరిమితులు ఏర్పడుతున్నాయి.

సోషలిస్టు సమాజ నిర్మాణాన్ని ధ్యేయంగా పెట్టుకున్నాం. అందుకు అనుగుణంగా సంపదను అభివృద్ధి చేసుకోవడం అవసరం. మన దేశం త్వరిత గతిని పారిశ్రామికాభివృద్ధిని సాధిస్తేనే గమ్యం మవుతుంది. రెండవ ప్రణాళిక లక్ష్యాలే పరిమితమైనవి. కాగా ఆ లక్ష్యాలను సాధించడానికి అవసరమైన సంఖ్యలో కూడా శాస్త్రజ్ఞులు సాంకేతిక నిపుణులు మనకు లేరు.

స్వభాష బోధనా భాషగా వున్నపుడే శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం వ్యాప్తికి వస్తుంది. సులభంగా ఎక్కువమంది విద్య నభ్యసించి జాతీయపునర్నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడానికి ముందుకు వస్తారు. ఆ దృష్ట్యా ప్రాంతీయ భాషలను బోధనాభాషలుగా అభివృద్ధి చేసుకోవడం అవసరం.

ఈ ప్రయత్నం చేయడంలో కొన్ని కష్టాలు లేకపోలేదు. కాని కష్టమేమీ లేకుండా మన సాంకేతిక విజ్ఞానాన్ని శాస్త్రీయ విజ్ఞానాన్ని కొద్ది మందికే పరిమితం చేసేదానికంటె ఎంతటి వ్యయప్రయాసలకైనా సిద్ధమై ఎక్కువమంది శాస్త్రజ్ఞులను, సాంకేతికనిపుణులను తయారు చేసుకోవడం అవసరం.

ఇంగ్లీషుభాష అంతర్జాతీయ ప్రఖ్యాతి కలదే. సాంకేతిక పదజాలం ఆ భాషలో బాగా అభివృద్ధి అయినమాట వాస్తవమే. కాని ఇంగ్లీషురాని దేశాల్లో సహితం పెద్దపెట్టున సాంకేతిక జ్ఞానం స్వభాషలోనే అభివృద్ధి చెందుతోంది. సోవియట్ యూనియన్‌లో ఈనాడు అమెరికాలో కంటె మూడు రెట్లు అధికంగా ఇంజనీర్లు తయారవుతున్నారు. కాని వారికి ఇంగ్లీషు రాదు. జపాను పెద్ద పారిశ్రామిక దేశంగా పేరుగాంచినదే. కాని ఆ శాస్త్రజ్ఞులు, నిపుణులు ఇంగ్లీషు భాషను గాదు అభ్యసించినది. నేడు చైనాలో పెద్ద యెత్తున వ్యాప్తి చెందుతున్న సాంకేతిక జ్ఞానానికి సాధనం వారి మాతృభాషే. పోతే పరాయిభాషను బోధనాభాషగా పెట్టుకొని గణనీయంగా పారిశ్రామికాభివృద్ధిని సాధించిన దేశం చరిత్రలో ఏదీ కనుపించదు.

సాంకేతిక పదజాలాన్ని ప్రాంతీయ భాషలో తయారు చేసుకోవడానికి అనేక చిక్కులు వుండవచ్చు. వెంటనే అటువంటి పదజాలం అభివృద్ధి కాకపోనూవచ్చు. కాని ఇంగ్లీషు పదాలు మన భాషల్లో వాడబడుతున్నట్లే సాంకేతిక పదాలనూ వాడుకోవచ్చు. ఆ విధంగా ఇంగ్లీషు భాష పరిమితంగా వచ్చినవారు కూడా కొన్ని గ్రంథాలను అవగాహన చేసుకునేందుకు అవకాశమూ వుంటుంది.

హైస్కూలు దశవరకు ప్రాంతీయ భాషల్లో బోధన పొంది, ప్రీయూనివర్శిటీ స్థాయినుండి ఇంగ్లీషు బోధనా భాషగా శాస్త్రజ్ఞానాన్ని పొందడంలో నేటి విద్యార్థులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు.

ఈ అనుభవాలన్నిటి దృష్ట్యా కళాశాలస్థాయిలో కూడా ప్రాంతీయ భాషనే బోధనా భాషగా చేయడం అవసరం. కాని అనేక రాష్ట్రప్రభుత్వాలు, అందుకు సన్నాహాలు సిద్ధంచేయటం లేదు.

ఈ సందర్భంలో 1963-64 నాటికి అన్ని కళాశాలల్లోనూ తమిళభాషనే బోధనా భాషగా ప్రవేశపెట్టడానికీ, అందుకు నాందిగావచ్చే సంవత్సరమే ఒక కళాశాలలో ఆ ప్రయోగం చేయడానికీ నిర్దిష్ట ప్రతిపాదన చేస్తున్న మద్రాసు ప్రభుత్వం అభినందించదగినది. తమిళ సంవత్సరాది రోజున మద్రాసు ప్రభుత్వం ఆ ప్రకటన చేయనున్నదనే వార్త సంతోషదాయకమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ విషయంలో ప్రత్యేకంగా అశ్రద్ధ కనపరచుతోంది. ఆంధ్ర విద్యాశాఖా మంత్రి ఇందుకు వ్యతిరేకిస్తున్నారు. ఏమైనా, మద్రాసు ప్రభుత్వం కంటే ప్రాంతీయ భాషను పరిపాలనా భాషగా అభివృద్ధి చేయడంలో తాము వెనుకబడబోమని ముఖ్యమంత్రి శాసన సభలో ప్రసంగించారు. కాని వాస్తవానికి ఆ ప్రయత్నంలోనే గాక మన భాషను బోధనా భాషగా చేయడంలో సహితం ఆంధ్ర ప్రభుత్వం వెనకే వూపులోనే వుండటం విచారకరం.

అసఫ్‌నగర్ ఉప ఎన్నిక

తేదీల ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 8

అసఫ్‌నగర్ నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరుగనున్న ఉప ఎన్నికకు ఈ క్రింది తేదీలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు — (శాసనసభకు శ్రీ వి. బి. రాజు ఎన్నిక చెల్లదేరదని హైకోర్టు తీర్పు యిచ్చివుండడంవల్ల, ఈ ఉపఎన్నిక జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే).

నామినేషన్లకు ఆఖరుతేదీ-ఏప్రిల్ 11; నామినేషన్ల స్క్రూటినీ తేదీ 14; నామినేషన్ల ఉపసంహరణ తేదీ 18, పోలింగ్ తేదీ మే 10. (వి. వి.)

ప్రభుత్వంచే ధాన్యం వ్యాపారం

లోక్‌సభలో మంత్రిప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించడానికి రూపొందించబడిన పథకాన్ని ఆహార, వ్యవసాయశాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు లోక్‌సభలో గట్టిగా సమర్థించుతూ మాట్లాడారు.

తన మంత్రిత్వశాఖ పద్దుపై ఎనిమిది గంటలపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ జైన్ నేడు ప్రసంగించారు

ప్రణాళికాసంఘం, జాతీయ అభివృద్ధిసమితి, కేంద్ర మంత్రివర్గమూ బాగా ఆలోచించిన తరువాతనే ఆహారధాన్యాల వ్యాపారం ప్రభుత్వమే నిర్వహించాలన్న పథకం రూపొందించ బడినదని శ్రీ జైన్ వివరించారు. ఈ పథకం ఆచరణ యోగ్యమైనదేగాక, ప్రస్తుత పరిస్థితులలో ఉత్తమమైనదనీ అయన్నారు. ఈ పథకం చివరికి ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే పూర్తిగా నిర్వహించడానికి దారితీస్తుందని కూడా అయనన్నారు.

ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్న పథకాన్ని యింతవరకూ ప్రభుత్వం ఆమలు జరపడంకుదిరకపోవడానికి కారణాలేమి అని ప్రశ్నించినందుకు సమాధానం చెప్పుతూ శ్రీ జైన్ ఇలా అన్నారు:

"ఈ పథకం అమలు జరపడానికి ఆలస్యం అయినందుకు నేను విచారిస్తున్నాను. ఆలస్యానికి కారణం ఆహారధాన్యాల వ్యాపారం ప్రభుత్వమే నిర్వహించడానికి అవసరమైన సిబ్బంది లేకపోవడమే. ఈ పథకం అమలు జరపడానికి అవసరమైన సిబ్బంది లభించడానికి కొంత సమయం పట్టింది. ఈ పథకం అమలు జరపడానికి ఆలస్యం అయినందుకు నేను విచారిస్తున్నాను. ఈ పథకం అమలు జరపడానికి ఆలస్యం అయినందుకు నేను క్షమాపణ కోరుతున్నాను."

పారిశ్రామిక ఒప్పందాలు

పరిశీలనకు రెండు కమిటీల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 9

ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో పనిచేస్తున్న పరిశ్రమల్లో, యజమానులకు కార్మికులకు మధ్య, ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒప్పందాలు, నిర్ణయాలు గాని, తీర్పులు గాని ఎంతవరకు అమలు జరుగుతున్నాయో తెలుసుకొనేందుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు కమిటీలను నియమించింది.

కార్మిక సంఘం 16 వ సమావేశం చేసిన సిఫారసుల దృష్ట్యా ప్రభుత్వం ఈ కమిటీలను ఏర్పరిచింది.

ఈ కమిటీలు కార్మిక న్యాయస్థానంతో నిమిత్తంలేని వివాదాలను పరిష్కరించుకోడంలో పరిశ్రమ యజమానులకు, కార్మికులకు మధ్య సామరస్య అవకాశాలన్ని గూర్చి పరిశీలిస్తాయి. ప్రవర్తన నిబంధనలు అమలు జరిగేటట్టు, పరిశ్రమలు ఫ్యాక్టరీ చట్టాన్ని పూర్తిగా అమలు జరిపేటట్టు కూడా ఈ కమిటీలు ప్రయత్నిస్తాయి.

పాక్-అమెరికా సైనికసంధి మన దేశానికి శత్రుచర్య

ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 8

పాకిస్తాన్-అమెరికా సైనికసంధిని ఖండిస్తూ, ఆ సైనిక సంధి భారతదేశ భద్రతకూ, సర్వంసహాధికారానికీ, స్వాతంత్ర్యానికీ ప్రమాదకరమనీ, అది మనదేశానికి శత్రుచర్య అనీ పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఒక తీర్మానం చేసింది.

పార్టీ మహాసభకు వచ్చినవారిలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తలున్నారు.

అమెరికా - పాకిస్తాన్ సైనిక సంధిపై భారత ప్రభుత్వం, తీసుకోవలసినంత దృఢవైఖరిని తీసుకోవడం శోచనీయం. అమెరికా ఆ సైనిక సంధిని రద్దుచేసుకోనక, కనీసం నాగించినట్లయితే, అది భారత ప్రభుత్వంపైనూ, ప్రజలపైనే శత్రుచర్యయే అవుతుందని అమెరికాకు తెలియ వలసిందిగా మహాసభ భారత ప్రభుత్వాన్ని కోరింది.

16 మే అమెరికా పాకిస్తాన్ సైనిక సంధి వ్యతిరేక దినంగా దేశమంతటా జరుపమని ఆఫ్రికా - ఆసియాసాలిడారిటీ సంఘం యిచ్చిన పిలుపును మహాసభ బలపరుస్తూ తీర్మానించింది.

చనిపోయిన పార్టీ కార్యకర్తే డ్యునకు జోహార్లు అర్పిస్తూ తీర్మానాలూ, కేరళ ప్రభుత్వాన్నీ, కేరళ ప్రజలకు అభినందనలు తెల్పే తీర్మానమూ, తీర్థయాత్రల రాజకీయ ఖైదీలను విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

దలైలామా ఉండే ప్రదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

బోద్ధిలామా ప్రయాణమైన దలైలామా, 12 రోజుల్లో ఆయన ఉండడానికేర్పాటు చేసిన ప్రదేశానికి వస్తాడనీ, భారత ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ రహస్య సమావేశంలో చెప్పారు. కాని దలైలామా ఎక్కడ ఉండేదీ ప్రధాని చెప్పలేదు

"పండితరాజ పంచామృతం"

కావ్యావిష్కరణ

శ్రీబూర్గుల షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో

హైదరాబాద్, ఏప్రిల్ 9

జనన్నాథ పండితరాయ ప్రణీతమైన "పండితరాజ పంచామృతం" సంస్కృత కావ్యాన్ని కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు తెలుగులోకి అనువదించారు. ఈ కావ్యాన్ని నేడిక్కడ శ్రీ బూర్గుల షష్టిపూర్తి ఉత్సవ సమయంలో ఆవిష్కరించారు. ఈ ఉత్సవం ఆంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యాన జరిగింది.

ఈ సందర్భంలోనే మలయాళంలో మహాకావ్యంగా ఎంచబడుతున్న "బాదాయణీయం" తెలుగు తర్జుమాను కూడా ఆవిష్కరించారు. ఈ కావ్యాన్ని ద్రావిడవారు వేవత్తుర్ వారాయణ భట్టాతిరి, ఈ కావ్యాన్ని శ్రీ కల్లూరి వెంకటసుబ్బ దీక్షితార్ తెలుగించి శ్రీ బూర్గులకు అంకితమిచ్చారు.

శ్రీ బూర్గుల షష్టిపూర్తి ఉత్సవానికి అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖాధిపతులు శ్రీ లక్ష్మీ నిరంజనంగారు, "పంచామృతం" కావ్యాన్ని తెనిగించినందుకు శ్రీ బూర్గుల అభినందించారు.

పండితరాయ కావ్యాన్ని తెలుగు వారికందించేఅవకాశం కల్పించినందుకు శ్రీ బూర్గుల, ఆంధ్ర రచయితల సంఘానికి అభినందనలు తెలిపారు. పండిత రాయ అందుకున్న మహోన్నత శిఖరాలను ఏ కవీ చేరుకోలేదన్నారు.

బొంబాయి రాష్ట్రంలోని కోయనా నదిపై నిర్మించే జలవిద్యుత్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు రెండుకోట్ల 50 లక్షల డాలరును ఇవ్వ నిర్ణయించింది

సర్వత్రా రేకెత్తుతున్న ఆశాభావానికి ఐక్ విఘాతం; క్రుశ్చేవ్ ఖండన

మాస్కో, ఏప్రిల్ 10

ఈ నెల నాలుగో తేదీని గెట్టిస్బర్గ్‌లో చేసిన ప్రసంగం ద్వారా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అంతర్జాతీయ ఉద్రిక్తతను పెంచడానికి జరుగుతూన్న ప్రయత్నాలకు స్పష్టంగా దోహదం చేశారని సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ఖండించారు.

'ప్రావ్దా' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్రుశ్చేవ్, ఐసెన్‌హోవర్ ప్రసంగాన్ని అవివేకంగా విమర్శించారు. ఈ ఇంటర్వ్యూని 'టాస్' వార్తాసంస్థ కూడా ప్రచురించింది.

బ్లాక్ సముద్రంపై సోవియట్‌ని 'సంతృప్తిపరచడం' చాల అసమంజసకరము, ప్రమాదకరమూ అవుతుందని ఐసెన్‌హోవర్ ఆ ప్రసంగంలో అన్న విషయం పాఠకులకు విదితమే.

క్రుశ్చేవ్ ఈ ప్రసంగాన్ని విమర్శిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"గెట్టిస్బర్గ్ ప్రసంగం ఆశ్చర్యాన్ని కలిగించక తప్పదు.

"అత్యవసరమయిన అంతర్జాతీయ సమస్యల పరిష్కారార్థం అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశాన్నీ, ఆ తరువాత శిఖరాగ్ర సమావేశాన్నీ జరపడానికి అంగీకారం కుదిరిందన్న సంగతి తెలిసినప్పుడు అన్ని దేశాల ప్రజలూ ఎంతో ఆనందించారు.

"ఈ అంగీకారం ఫలితంగా అంతర్జాతీయ వాతావరణం స్పష్టంగా మెరుగయిందనికూడా అందరూ భావించారు. రాజకీయవేత్తలు అంగీకారం మరుస్తుంటారనీ, శాంతి పరిరక్షణ ఇక తప్పక జరుగుతుందనే ఆశకూడా అంకురించింది.

"కాని, ఇలా జరగడం కొందరికి ఇష్టంలేనట్లు కనబడుతూంది. ప్రజలను నిరంతర భయాందోళనల్లో ఉంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అధ్యక్షులు ఐసెన్‌హోవర్ కూడా ఈ ప్రయత్నాలకు తోడ్పడుతున్నారనే చెప్పవలసి ఉంది.

"నిరంతర యుద్ధసన్నాహ వాదుల్లో మరీ కరడు గట్టినవారు, సోవియట్ విషయంలో మొదటినుండీ చేస్తూ వచ్చిన వాదనలనే ఐసెన్‌హోవర్, ఇంచుమించు పూర్తిగా పునశ్చరణ చేశారు.

"ప్రపంచాధిపత్యం సాధించడానికి కమ్యూనిస్టులకు ఒక కుట్ర ఉన్నదని ఐసెన్‌హోవర్ అంటున్నారు. ఏ దేశం విషయంలోనూ సోవియట్‌కి ఎన్నడూ కూడా దురాక్రమణ ఉద్దేశం లేదు; ఇక ముందు ఎప్పుడూ ఉండదు కూడా.

"యుద్ధాన్ని నివారించడమూ, మానేయాలనీ, ఇతర అన్ని దేశాలకూ కూడా నిరంతర శాంతి భద్రతలు ఉండేలా చేయడమూ ఇదే మా విదేశాంగ విధానం ఏకైక లక్ష్యం. ఈ లక్ష్యం ఎన్నిటికీ మారదు."

సోషలిస్టు సభ్యుని తొలగింపు

(1వ పేజీ తరువాయి)

గానే శ్రీ బడోరియా ఇలాఅన్నారు: రక్షణశాఖపై ప్రసంగించడానికి మా పార్టీకి అవకాశమివ్వనేలేదు. ఇక్కడ మాట్లాడడానికి నాకుగల హక్కును నేను వినియోగించుకో దలచాను. మాపట్ల వివక్షత చూపుతున్నారు."

"రక్షణ పద్దుపై కేటాయించిన వ్యవధిముంచిపోయింది; ఎవరికీ మాట్లాడే అవకాశంలేదు. కాబట్టి శ్రీ బడోరియా హుర్రోవాలి" అని డిప్టీ స్పీకరు అన్నారు.

డిప్టీ స్పీకరు సర్దార్ హుకుంసింగ్ ఇంకా ఇలా అన్నారు:

"ఈ గ్రూపు సభ్యులు (సోషలిస్టు గ్రూపు) వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన 12 పద్దులపై ప్రసంగించారు. ప్రతి మంత్రికి సంబంధించిన పద్దులపైన ప్రతి గ్రూపు ప్రసంగించాలంటే, అది సాధ్యం కాదు. ఇతర మంత్రుల పద్దులపై ప్రసంగించడానికి కొన్ని గ్రూపులకు అసలే అవకాశం దొరకలేదు. సంగతి సందర్భాలిట్లుండి కూడ, తమకు పక్షపాతం జరుగుతున్నదని సోషలిస్టు సభ్యులు ఫిర్యాదు చేయడం నా మనస్సుకు కష్టంగా వున్నది."

శ్రీ బడోరియా డిప్టి స్పీకరుకు అడ్డు తగిలి ఇలా అన్నారు:

"ఎవరి దయాదాక్షిణ్యాలవల్లా, నేనిక్కడికిరాలేదు. రక్షణ మంత్రి పద్దులపై ప్రసంగించనిదే నేను కూర్చోను."

అందుపై కొందరు సభ్యులు "అధ్యక్షుని అధికారాన్ని ధిక్కరించడానికి ఎవరికీ వీలులేదు. అందుకు మే మనుమతించము."

శ్రీ బడోరియా బయటికివచ్చి వెళ్ళిపోవాలి లేకుంటే తన మాటలపైనా ఉపన్యసించుకోవాలి అని డిప్టీ స్పీకరు ఆదేశించారు.

శ్రీ బడోరి గూడా నిరాకరించారు. అయితే వెంటనే సభనుండి వెళ్ళి పొమ్మనీ డిప్యూటీస్పీకరు శ్రీ బడోరియాను ఆజ్ఞాపించారు.

"శ్రీ బడోరియా నాఆజ్ఞ పాటించకపోతే, సభనుండి ఆయన్ను బయటికి తీసుకొనిపోవలసిందిగా మార్షల్‌ను ఆదేశించవలసి వస్తుంది."

శ్రీ బడోరియా: మీ మార్షల్‌ను పంపండి. నేను బయటికి పోను."

శ్రీ బడోరియా లోక్‌సభ కార్యక్రమానికి ఉద్దేశపూర్వకంగా అడ్డుతగలడంద్వారా లోక్‌సభ నిబంధనలను ఉల్లంఘించారు కాబట్టి అయన్ను లోక్‌సభనుండి 7 రోజుల పాటు సస్పెండుచేస్తూ డిప్టీస్పీకరు తీర్మానం ప్రతిపాదించారు. తీర్మానం ప్రతిపాదించేటప్పుడు సభంతా ఉద్రిక్తంగా వుంది. మూజువాణీ ఓటుతో తీర్మానం నెగ్గేటట్లు స్పీకరు ప్రకటించారు. కాని శ్రీ బడోరియా డివిజన్ కోరారు. 164 మంది అనుకూలంగానూ, ఇద్దరు ప్రతికూలంగానూ ఓటు చేశారు.

సభనుండి వెళ్లిపొమ్మని కొంతమంది ప్రతిపక్షసభ్యులు ఈ సమయంలో శ్రీ బడోరియా వద్దకు వెళ్ళి చెప్పారు.

డిప్టీస్పీకరు లేచి అన్నారు: ఇలా జరిగినందుకు నాకు పశ్చాత్తాపంగా వుంది. కాని నేను సభ్యులపై చర్య తీసుకోకపోతే, ఈ సభలో క్రమశిక్షణ ఉండదు. నేను ఈ అధ్యక్షపీఠానికి అర్హుణ్ణి కాకపోవచ్చు (లేదు లేదని కేకలు) కాని సభాగౌరవం కాపాడటం అవసరం. నేను నాపని నిర్వర్తిస్తున్నాను."

కాని శ్రీ బడోరియా మార్షల్‌తో పని లేదు.

డిప్టీస్పీకరు శ్రీ బడోరియా సభనుండి వెళ్లిపోవాలి. లేకపోతే మార్షల్‌ను పిలిపించవలసి వస్తుంది.

బడోరియా: "మార్షల్ రాని. నన్ను నేను రక్షించుకోవడానికి సిద్ధంగా వున్నా."

మార్షల్ శ్రీ బడోరియా వద్దకువెళ్ళి చేతులుపట్టుకొని దయచేసి బయటికి వెళ్ళండి అని విజ్ఞప్తిచేశారు.

శ్రీ బడోరియా పోనన్నారు. అనేక మంది సభ్యులు "సభనుండి వెళ్ళిపో"అని కేకలేశారు. మార్షల్ శ్రీ బడోరియాను బయటికి లాక్కొనిపోవడానికి ప్రయత్నించాడు. కాని అతను ప్రతిఘటించేసరికి సభలో గోలబయలుదేరింది.

"కావలివాళ్ళ సహాయం తీసుకొని అల్లరి బయటికి లాక్కొని పోండి"అని స్పీకరన్నారు.

ఇద్దరు కావలివాళ్ళు మార్షల్ కు సహాయంగా వచ్చేసరికి చాలామంది సభ్యులు "ఆయనకు నొప్పి కలుగకుండా తీసుకొనిపోండి" అని అరచారు.

కావలివాళ్ళు, మార్షల్ కలసి శ్రీ బడోరియాను బయటికి ఎత్తుకొని పోయారు.

మున్సిపల్ కమిషనర్‌పై అవిశ్వాసం

గూడూరు, ఏప్రిల్ 10

నెల్లూరుజిల్లా గూడూరు మునిసిపల్ కమిషనర్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ, అతనిని గూడూరునుండి తక్షణమే బదిలీచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సమావేశం మునిసిపల్ భవనంలో ఏప్రిల్ 6వ తేదీన జరిగింది. శ్రీ పసుపులేటి సిద్ధయ్యనాయుడుగారు అధ్యక్షత వహించారు. సభ్యులు 16 మందికి 18 గురు హాజరైనారు

ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

"కమిషనర్ శ్రీ కె. వి. సుబ్రమణ్యేశ్వరరావు యొక్క పక్షపాతబుద్ధి నిరంకుశత్వం, కౌన్సిల్ తీర్మానాలపట్ల, ప్రభుత్వ రూల్సుపట్లచూపే నిర్లక్ష్యాన్ని బట్టి వీరి సామర్థ్యమందు ఈ కౌన్సిల్ వారికి విశ్వాసం లేదు. కనుక వీరిని గూడూరు నుండి తక్షణమే బదిలీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

అల్లూరాదునుండి వెలువడుతున్న అమృతబజారు పత్రిక నేటినుండి ఆగిపోతున్నదని యజమానులు ప్రకటించారు.

కత్తిరింపులు

కుట్రదారుల కేంద్రం కాలింపాంగ్

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ఏప్రిల్ 8వ తేదీ సంచికలో 'కాలింపాంగ్' అను శీర్షిక క్రింద సంపాదకీయ వ్యాఖ్య వ్రాసింది. అందులో ఇలా తెలియజేసింది:

"కుట్రదారులు తరచు మారుపేర్లతో వ్యవహరిస్తూ ఉంటారు. కాని వారి స్థావరాలు అందరికీ తెలిసే ఉంటాయి. కాలింపాంగ్ వివిధ జాతులకు, తరహాలకు చెందిన కుట్రదారుల కేంద్రమని ప్రధాని నెహ్రూ లోక్‌సభలో ప్రకటించకముందే ఈ విషయం చాలా మందికి తెలుసు. భారత టిబెట్ సరిహద్దులలోఉన్న ఈనగరం అన్నిరకాల పుకార్లకు, నీలివార్తలకు, కుట్రలకు స్థావరమనే సంగతి తెలిసిన విషయమే. ఎత్తైన కొండల మధ్యలో ఉన్న ఆ నగరం, నిరంతరం మంచు కురుస్తూఉండే ఆవాతావరణం, రహస్య కార్యకలాపాలకు చాలా అనువైనది. కాలింపాంగ్ అనే పేరులోనే పై అర్థమంతా మ్రోగిస్తున్నదా అనిపిస్తుంది. ఈ నగరంలోని భవనాలలో, రహస్య ఏజంట్లు, ప్రత్యేకవిలేఖరులు, కట్టు కథలను రచించేవారు, విస్మయ కరమైన వార్తలను ప్రచారంలో పెట్టుటయే వృత్తిగాగలవారు, కుట్రదారులు చేరుతూ ఉంటారు. తమ కార్యక్రమాలకు అనువైన పరిస్థితులకు వారు ఎదురుచూస్తూ ఉంటారు. టిబెట్ నుండి వచ్చిన కాందిశీకులకు సహజంగానే కాలింపాంగ్ కుట్రగా తయారైంది.

"అయితే కాలింపాంగ్ చాలచిన్న నగరం. ఇంతమంది కుట్రదారుల రహస్యాలన్నిటినీ దాచిపెట్టగలశక్తి ఆ నగరానికి లేదు. అందులోనూ ప్రతివారూ, తన పొరుగువానిపై సి. ఐ. డి. నిఘా వేసి ఉంచే స్థితిలో రహస్యాలేలా దాగుతాయి? కనుకనే కాలింపాంగ్‌లో పుట్టే ప్రతి వార్త న్యూఢిల్లీ, పెకింగు, బహుశా లండన్, మాస్కో, వాషింగ్‌టన్‌లలో కూడా వెంటనే ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.

"మొదటి ప్రపంచయుద్ధానంతరం బాల్టిక్ రాజ్యమైన లాట్వియా రాజధాని నగరం రీగా ఏవిధంగా కుట్రదారులకు, నీలివార్తలకు కేంద్రమయిందో, ఇప్పుడు కాలింపాంగ్ కూడా ఆదేస్థితిలో ఉంది. కనుక కాలింపాంగ్‌ను గురించిన వాస్తవ విషయాలను పెహ్రూ బహిర్గతం చేయటం చాలా మంచిపని అయింది. పంచశీల సూత్రాలనుసరించే దేశంలో విధ్వంసకారులకు, రహస్య ఏజంట్లకు కేంద్రాలుగా ఉపయోగపడే స్థావరాలు ఉండటానికి వీలులేదు."

శాంతియుత పరిష్కారానికి భారత ప్రభుత్వం తోడ్పడాలి

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 8వ తేదీ సంచికలోనే విన్సెన్ (సాక్షి) పేరుతో ఒక విలేఖరి టిబెట్ సమస్యపై ఇలా వ్రాస్తున్నారు:

"టిబెట్ ఘటనలను అంచనా వేసేటప్పుడు భౌగోళికంగాను, సామాజికంగాను టిబెట్ పరిస్థితిని ఆలోచించడం అవసరం. టిబెట్ చాలా ఎత్తయిన పీఠభూమి ప్రాంతం. ఇందులో కొంత భాగంలో స్థిరనివాసం ఏర్పరచుకున్న కర్షకులున్నారు. మిగతాభాగంలో గొర్రెలను పెంచుకొంటూ జీవించే, సంచారతెగలు, అర్ధసంచార తెగలు ఉన్నాయి. ప్రజలలో యిట్టి రాజకీయ చైతన్యమూ లేదు. అధికారం, హక్కులు అన్నీ భూస్వామ్య ప్రభువులైన కులాధిపతుల గుత్తిపెత్తనంలో ఉన్నాయి. భూసంస్కరణలను తదితర సంస్కరణలను త్వరితం చేయాలని చైనా ప్రయత్నించి ఉండవచ్చు. ఈ తిరుగుబాటుకు అది ఒక కారణం కావచ్చు. కంఫా తెగవారు తిరుగుబాటులో ప్రధాన భాగస్వాములు. లాసాలో జరిగిన ఘటనలకూడా ఆసహజమైనవి కావు. లామాలు అందరికంటే పెద్ద భూస్వాములు కనుక, సాయుధ ప్రతిఘటనలో వారిలో కొందరు ప్రముఖపాత్ర వహించి ఉండవచ్చు. తిరుగుబాటును అణచివేసే యత్నంలో కొన్ని మఠాలకు, ఆరామాలకు నష్టం కలిగి ఉండవచ్చు. ఇది ఎంత విచారకరమైనప్పటికీ ఆ పరిస్థితులలో అనివార్యం" అని 'సాక్షి' తెలియజేశాడు.

టిబెటు సమస్యపై భారత ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నదని వివరిస్తూ, 'సాక్షి' ఇలా వ్రాస్తున్నాడు.

"దలైలామా భారతదేశం చేరుకున్నాడు. ఈ పరిస్థితి అవకాశంగా తీసుకుని టిబెట్ సమస్య శాంతియుత పరిష్కారానికి భారత ప్రభుత్వం కృషి చేయటం అవసరం. టిబెట్‌కు గల స్వయంపరిపాలనాహక్కుకు, దాంతో బాటు టిబెట్‌పై చైనాతుగల సార్వభౌమాధికారానికి భంగం కలుగని పద్ధతిని కనిపెట్టాలి.

"ఈ సందర్భంలో మనంఒక చిక్కు సమస్యను పరిష్కరించాలి. తరచు ఈ సమస్య చాలా అవేళలకు కారణమౌతున్నది. సార్వభౌమాధికారం, స్వయంపరిపాలనా హక్కు ఈరెంటికీ సరిహద్దులేవి అనేదే ఈ సమస్య. ఒకేమాటను జేర్చేవ్యక్తులు వేర్చేవ అర్థాలతో వాడకచ్చు. అందువలన కూడా అనేక ప్రమాదాలు ఏర్పడవచ్చు.

"చైనా పౌరులపై ప్రత్యేక అధ్యయనంచేసిన ఒక ఫ్రెంచి రచయిత పైకున్ డిబోవాయర్ ఇలా వ్రాస్తున్నారు. స్వయం పరిపాలనా హక్కు అంటే చైనాకారిడార్‌లో దైనందిన పరిపాలనలో స్వాతంత్ర్యం అని అర్థం. చైనాలోని వివిధ మైనారిటీ జాతులు, రాజకీయంగా కేంద్ర ప్రభుత్వ విధానాన్నే అనుసరిస్తూ దైనందిన వ్యవహారాలలో మాత్రం స్వతంత్రంగా ఉంటాయి" అని ఫ్రెంచి రచయిత వ్రాస్తున్నాడు.

'చైనా అంతటా టిబెటులో సహా సామాజికవ్యవస్థను మార్చాలని సంస్కరణలను ప్రవేశపెట్టాలని చైనా ప్రభుత్వం సహజంగానే ప్రయత్నిస్తున్నది. సంస్కరణలంటె ఇష్టంలేని కక్షులు, స్వయంపరిపాలన హక్కు పేరుతో సంస్కరణలను తీవ్రంగా ప్రతిఘటించే అవకాశం లేకపోలేదు.

"కనుక ఈపరిస్థితులలో భారత ప్రభుత్వం ఎంతో నిగ్రహాన్ని, ఓర్పును, చాకచక్యాన్ని ప్రదర్శించి, టిబెట్ చైనాలమధ్య సామరస్యం సాధించాలి. తొందరపాటుతో, అవాలోచితంగా చైనాను విమర్శించటం వలన అటు టిబెట్‌కుగాని ఇటు దలైలామాకుగాని ఎట్టి లాభంకలుగదు."

కమ్యూనిస్టు సభ్యుడు ప్రతిపాదించిన కోతితీర్మానం 119-17 వోట్లతో పథకారు నిరాకరించారు.

కంట్రోలు ధరలకు కేరళకు బియ్యం అందించాలి

కేంద్రప్రభుత్వానికి కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

ఎర్నాకులం, ఏప్రిల్ 9

మిగులురాష్ట్రాలనుండి కంట్రోల్ ధరలకు తగినంత బియ్యాన్ని కేరళకు అందించేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించాలని కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం కోరింది.

కార్యవర్గ సమ

రేడియో

ఆదివారం, ఏప్రిల్ 12

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40భక్తిరంజని, 7-0తె. వా; 7-15 అమరవాణి, 7-30 కీర్తనలు, 7-45 సంగీతశిక్షణ; 8-30 చిన్నపిల్లల కార్యక్రమము, 11-30 (పిల్లలకొరకు రేలే), మధ్యాహ్నం: 12-30 సినిమా 1-0 రంగవల్లి (హైదరాబాద్ నుండి రేలే), 1-30 విశోత్సవ గీతావళి, 2-20 పిల్లల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రేలే); 3-0 టి. వి. రత్నం (హైదరాబాద్ నుండి రేలే), సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు, 7-30 (హైదరాబాద్‌నుండిరేలే), 7-40 లలితసంగీతం 8-30 ఫిల్మీ నుండి రేలే), 9-15 లలితసంగీతం, 9-30 విశోదోత్సవము (తెలుగు), 11-0 సమాప్తి.

హైద్రాబాద్ - బి

ఉదయం: 6-30 సుప్రభాత్; 9-0 వి. అంకయ్య, మధ్యాహ్నం. 11-30 హైదరాబాద్ ఎ వలె, 12-30 హైదరాబాద్ ఎ వలె; 2-10శాస్త్రీయ సంగీతము 2-20 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం: 6-0 హైదరాబాద్ ఎ వలె; 6-15 గ్రామస్థుల కార్యక్రమం బారిస్టర్ పార్వతీశం హాస్యనాటిక, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 దక్షిణిహిందీరాజ్; 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-0 సమాప్తి.

బాపట్ల తాలూకా చెరుకూరు నేరళ్ళ సుబ్బయ్య హైస్కూలు సారస్వత సమితి తృతీయ వార్షికోత్సవం గత నెల 28 వ తేదీన జరిగింది.

ఎల్లప్పుడూ సూపర్ పవర్ బ్యాటరీలనే కోరుకొనండి



వేలకొలది మోటారుకార్లకు, ట్రాక్టర్లకు మా సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగింపబడుచున్నవి సాధారణంగా ధానినే అందరూ కోరుచున్నారు. మీరూ దానిని ఉపయోగించుకోవచ్చు.

త్వరలో స్టార్టుచేయుటకు ప్రకాశమైన దీపములు ఉత్తరవాదముగా పనిచేయును. ఇప్పుడు నవీనమగు ద్రావకములచేత చెడవటంలేదు. "ప్రెషర్‌గాస్" ప్రత్యేకముగా అమర్చబడి యున్నది. తయారు చేయువారు:

SUPER POWER BATTERIES INDIA PRIVATE LTD.,
Krishna Nivas, Charni Road Corner,
New Queen's Road, BOMBAY—4
హెడ్ ఆఫీసు: బొంబాయి

డిస్ట్రిబ్యూటర్లు రహీంఖ్రదర్సు నాట్లర్ కారు. 21 కాశేశ్వరరావుమార్కెట్, విజయవాడ



'సిద్ధాంతాలకు దేశీయ విదేశీయ భేదాలులేవు'

యడ్లనపూడిలో శ్రీచంద్ర రాజేశ్వరరావుప్రసంగం

యడ్లనపూడి, ఏప్రిల్ 7

సిద్ధాంతాలకు దేశీయ, విదేశీయ భేదాలులేవని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు నర్సరావుపేట తాలూకా యడ్లనపూడిలో జరిగిన బహిరంగ సభలో అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ సందర్భంలో యీ నెల 3 వ తేదీన ఈ సభ జరిగింది. శ్రీ వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు. 1500 మందికి పైగా హాజరయ్యారు. సభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు.

ఈ సంవత్సరం వేరుశనగ, మిర్చి, పొగాకు వగైరా వ్యాపారపంటలు బాగా దెబ్బతిన్నాయి. ఒక్కతుమ్మలూరు ప్రాంతంలోనే వర్జీనియా అంతా దెబ్బతింది. ఈసంగతిఎలా? అనిరాష్ట్రప్రభుత్వాన్ని అడిగితే కేంద్రాన్ని అడుగమంటారు. కేంద్రాన్ని అడిగితేరాష్ట్రాన్ని నిదంటారు. పొగాకు రైతులున్న ప్రాంతాన్ని వదిలి ఢిల్లీలో పొగాకు రైతుమహాసభజరుపుతామంటున్నారు.

ఇతరదేశాల సిద్ధాంతాలను అనుసరించే వారినిగా మమ్ము చిత్రిస్తున్నారు సిద్ధాంతాలకు స్వదేశీ, విదేశీ అనే భేదాలు లేవు. ఆ మధ్యకు వస్తే "కాంగ్రెసు" అనే యింగ్లీషు పదం అమెరికా నుంచి తీసుకున్నదిగదా! మార్క్సిజం విశ్వమానవ సిద్ధాంతం అయినందుకు మేముగర్వపడుతున్నాం. కాంగ్రెసు మనకు మేలుచేయదన్న సత్యాన్ని చెప్పినందుకు ఆ రోజుల్లో మమ్మల్ని నిస్బంధంలో పెట్టారు అడవులకు తరిమారు.

ఈనాడు రైతుకొనే వస్తువుల ధరలు పెరిగి పోయాయి. బండి పట్టాలు జత రు.40కంట్రోలుధర, బ్లాకులోరు.90లు అమ్ముతుంది. ప్రభుత్వ వ్యవసాయశాఖ ఎందుకూ కొరగానిదిగా వుంది. ప్రజల కష్టసుఖాలు మంత్రులకు పట్టటంలేదు ఒక మంత్రి తన క్రిందనున్న శాసన సభ్యుల్ని, ఎటూ పోకుండా చూచుకోవాలి. ముఖ్యమంత్రిఅందరుమంత్రుల్ని చూచుకోవాలి. గ్రామాల్లో మనం సంకుచితమైన ఆలోచనలు, కక్షలు మర్చిపోవాలి. బాగా పండించటానికి పండిన వాటికి మంచి ధరలు రావటానికి అందరు కలసి ఐక్యంగా కృషి చేయాలి."

బహిరంగసభలో కమ్యూనిస్టుపార్టీ నిధికి రు. 416 లు సమర్పించారు. స్థానిక కార్యకర్తలు 10, 15 రోజుల పాటు కృషిచేసి, ముఖ్యంగా వ్యవసాయకార్మికులు, రైతులను, ఎక్కువమందిని కలుసుకొని ఈనిధిని పోగుచేశారు.

తర్వాత శ్రీ కోనూరి పున్నయ్యగారి హరికథా కాలక్షేపం జరిగింది.

తుళ్లూరులో రు 1000 లు సమర్పణ

తుళ్ళూరు, ఏప్రిల్ 4

గుంటూరు తాలూకా తుళ్ళూరులో గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన శ్రీ కాడిపిశేని రాఘవయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారుపన్యసించారు. సభకు చుట్టుపట్లగ్రామాలనుండి ఐదువేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలు అన్ని రాజకీయాభిప్రాయాలు గల ప్రజల దగ్గరకువెళ్ళి విరాళాలు వసూలుచేశారు. వెయ్యి రూపాయిల నగదును శ్రీ రాజేశ్వరరావుగారికి సమర్పించారు. సభలోనే వ్యక్తులనుండి మరొక రు 20 లు అప్పటికప్పుడు విరాళాలు వచ్చాయి. ఇవి కాక రు 400 ఖాద్దాలు వున్నాయి.

దాతలందరికీ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పంగులూరి కోటేశ్వరరావుగారు అభినందనాలు తెలిపారు. సభఅనంతరం మంగళగిరి అభ్యుదయనాట్యమండలి వారు "లంకెల బిందెలు" అను నాటకాన్ని ప్రదర్శించారు.

కంకి - కొడవలి గుర్తునేఎన్నుకోండి

ఖమ్మం, ఏప్రిల్ 9

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎస్. ప్రసాదరావుగారు ఇలా ప్రకటిస్తున్నారు.

తెలంగాణా ప్రాంతంలో పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నవి. గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, అభిమానులు తెలంగాణాలో పి. డి. ఎఫ్. ఎన్నికల చిహ్నమైన చేతిగుర్తుపై వోటీ చేశారు. త్రీ కారణంవల్ల నేడు జరుగుతున్న పంచాయితీ ఎన్నికల్లో "చేతి గుర్తు" పైననే వోటీ చేయాలనే ఉత్సాహం గ్రామాల్లో కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు, సానుభూతిపరులకు వుంది. కాని పి. డి. ఎఫ్. రద్దుగావడం వల్ల ఇప్పుడు ఎన్నికల చిహ్నమైన చేతి గుర్తుకు ఖులేరికీ యివ్వరు. కావున నేడు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, మిత్రులు, కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల చిహ్నమైన "కంకి-కొడవలి" గుర్తునే కోరుకోవలసివుంటుంది. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు గమనించాలని కోరుతున్నాను.

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 10

[మధ్యాహ్నం 2 గం॥ 1 వరకు]

బంగారం ధరలు		
మేలిమి: పాట్లు	120	8 0
మూసు	120	0 0
పరకను	78	0 0
నిండి: 100 తులములు	202	0 0
తులము	2	1 0
ధాన్యం ధరలు		
24 సెంబరు	రు 29	0 0
వంకసన్నాలు	26	8 0
12 సెంబరు	26	0 0
అక్కుళ్ళు	24	8 0
తనుము	24	8 0
బియ్యం ధరలు		
24 సెంబరు	రు. 68	0 0
వంకసన్నాలు	62	0 0
12 సెంబరు	60	0 0
అక్కుళ్లు	58	0 0
తనుము	58	0 0
అపరాల ధరలు		
మినుములు 240 పౌ	56	0 0
కందులు	57	0 0
వల్లపెసలు	61	0 0
పచ్చపెసలు 280	63	0 0
పచ్చపెసలు (పెట్టవి)	60	0 0
సెనగలు దేశవాళి	55	0 0
,, (పంజాబ్)	51	0 0
ధనియాలు 26 కుంచాలు	58	0 0
ఉలవలు	37/- 40	0 0
ఆముదాలు	41	8 0
పంచదార (వుయ్యూరు)	111	8 0
కొబ్బరిసూసె దబ్బా	88	0 0
వెల్లుల్లి మణుగు	6-4-0 7	12 0
జెల్లం మణుగు	6-8-0 8	8 0
మిర్చి ,,	17-0-0 22	0 0
నీరుల్లి ,,	1	14 0
చింతపండు ,,	7-0-0 13	8 0
నువ్వులపూసె ,,	85	0 0
పేరుశనగపప్పు 177 పౌ		
జగ్గయ్యపేట	62	8 0
కోదాడ	62	11 0
పూసె మణుగు	18	0 0
కేక్ 160 పౌనులు	21	0 0
కొబ్బరికాయలు 1000	210-0-0	248-0-0
సుంచులు 100	98	8 0
డిటో ఫార్వర్డు	86	0 0
తవుడు	11	8 0
	12	4 0

'గండిపాలెం ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి'

ఉదయగిరితాలూకారైతుసంఘ అభ్యర్థన

ఉదయగిరి, ఏప్రిల్ 7

నాల్గునూర్ల సంవత్సరాలక్రితం శ్రీ కృష్ణదేవరాయులచే నిర్మించబడి, ప్రస్తుతం శిథిలమైన "గండిపాలెం ప్రాజెక్టు"ను వెంటనే నిర్మించాలని కోరుతూ ఉదయగిరి తాలూకా రైతు సంఘంవారు తీర్మానించారు.

ఉదయగిరి తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం ఏప్రిల్ 5 వ తేదీ మధ్యాహ్నం లక్ష్మీపురం గ్రామములో శ్రీ వేమూరు రమణయ్యచౌదరి గారి అధ్యక్షతను జరిగింది.

సమావేశానికి తాలూకా నలుమూలల నుండి 80 మంది కార్యకర్తలు హాజరయ్యారు. తాలూకా రైతుసంఘ ఆర్గనైజరు, జిల్లారైతుసంఘ కార్యవర్గసభ్యులైనశ్రీయస్. ఖాదరువల్లిగారు, తాలూకాలోని రైతుల పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి వివరించారు. ప్రభుత్వం రైతాంగంపై ఒక వైపున పన్నులు వేస్తూ రెండవవైపున రైతులకు జీవనాధారమైన నందికొండ ప్రాజెక్టును గుంటూరు జిల్లా వరకే పరిమితం చేయడం మెట్ట తాలూకాలకు తీరని అన్యాయం చేయడమేనన్నారు, తాలూకాలో మైనరు యిరిగేషన్ స్కీముల ఆవశ్యకతను గురించి వివరించుతూ తాలూకాలో బలీయమైన రైతుసంఘం నిర్మించడం ద్వారానే రైతాంగం పరిస్థితులు చక్కబడగలవని వివరించారు. తర్వాత జిల్లా రైతుసంఘ కార్యదర్శి, శాసనసభ్యులు అయిన శ్రీ బస్వా రెడ్డి శంకరయ్యగారు నెల్లూరు జిల్లాలో రైతుసంఘం కృషిని వివరించారు. తర్వాత క్రింది తీర్మానాలను చేశారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టును రెండు దశలుగాగాక మొత్తం ప్రాజెక్టును ఒకేదశలో పూర్తిచేయాలి.

మెట్ట తాలూకా అయిన ఉదయగిరి తాలూకాలోని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలి.

ఇంతవరకు పని ప్రారంభించని (1) సుద్దవడకలస్కీము, (2) తుంగభాగు స్కీములను వెంటనే పని ప్రారంభించాలి.

ఉదయగిరి ఫిర్కాలో గండిపాలెం ప్రాజెక్టు శ్రీ కృష్ణదేవరాయల కాలములో నిర్మించినది. ఈ ప్రాజెక్టు కొన్ని సంవత్సరముల క్రితం తెగిపోవడం జరిగింది. అనేక సంవత్సరాలుగా రైతులు ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వం ఈ ప్రాజెక్టును గురించి ఆలోచించక పోవడం చాలా శోచనీయం. ప్రతిసారి ఎన్నికల సందర్భములో ప్రాజెక్టు నిర్మించనున్నామని ప్రభుత్వం ఇన్వెస్టిగేషన్ చేయడం మాత్రం జరుగుతుంది. తర్వాత వాయిదా వేయడం జరుగుతుంది. కావున వెంటనే గండిపాలెం ప్రాజెక్టును మంజూరుచేసి పని ప్రారంభించాలి.

ఉదయగిరి ఫిర్కా బసిరేనిపల్లెకు ఎగువన, మర్రిపుట్లబాగుకు, బసిరేనిపల్లెకు ఎగువ రెండుకొండల మధ్య రిజర్వాయరు నిర్మించినచో ఎక్కువ గ్రామాలకు నీటి సదుపాయం లభించగలదు. ఈ రిజర్వాయరును గురించి ప్రజలు అనేక సంవత్సరముల నుండి ఆందోళన చేయుచున్నను ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. వెంటనే "మోటు కొండల రిజర్వాయరును నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

ఆసుపత్రి నర్సు అసభ్య ప్రవర్తన

నర్సాపురం, ఏప్రిల్ 8

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న నర్సు శ్రీమతి యస్. సి. ప్యారీ రోగులపట్ల చాలా అసభ్యంగా ప్రవర్తిస్తున్నది. ప్రభుత్వ ఇన్‌జెక్షెంటు వార్డులో వున్న రోగులను నానా బూతులు తిట్టడం పరిపాటి అయింది. రాత్రులందు రోగులతో గాని, ఆసుపత్రి సిబ్బందితో గాని పోట్లాట పెట్టుకొని రోగులకు మనశ్శాంతిలేకుండా చేస్తున్నది. ప్రసవించడానికి వచ్చిన స్త్రీలను కించపరుస్తూ "పెండ్లి ఎందుకు చేసుకొన్నావు? ఇంతరాత్రి ఎందుకు వచ్చావు?" మొదలయిన ప్రశ్నలువేసి యిబ్బంది పెట్టుతున్నది.

ఇన్‌జెక్షెంటు వార్డులోవున్న రోగులపట్ల ప్రత్యేకశ్రద్ధతీసుకొని వారి రోగాలు తగ్గేటట్లు జేయడానికి బదులు వారికి మాటల ద్వారాను చేతులద్వారాను యిబ్బందిపెట్టి మనశ్శాంతిలేకుండా చేస్తున్నది. డ్యూటీలో వున్నప్పుడుకూడా చీరకట్టుకుని పనిజేయుట రూల్సుకువ్యతిరేకం. మార్చి 28 వ తేదీన డి. యం. ఓ. గారు నర్సాపురం వచ్చిన సందర్భంలో రోగులు స్వయంగా సంతకాలుచేసి పై విషయాలన్నీ వ్రాతమూలకంగా తెలియజేశారు. కొంతమందిని విచారణ కోసినట్లు తెలుస్తున్నది. కాని యింతవరకు ఆమె ప్రవర్తనగాని, ఆసుపత్రి పరిస్థితులుగాని ఏమీ మారియుండ నందుకు రోగులు చాలా ఆందోళన చెందుతున్నారు.

సభలు-సమావేశాలు

ఒంగోలు తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశం ఒంగోలులో ఏప్రిల్ 12 వ మధ్యాహ్నం జరుగుతుంది.

♦ ♦ ♦

తెనాలి తాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశం ఈనెల 12 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలనుండి తెనాలిలో శ్రీ రాని హైమారావుగారి ఇంటివద్ద జరుగుతుంది. సమావేశానికి జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ కొల్లా వెంకయ్యగారు హాజరవుతారు.

♦ ♦ ♦

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక కార్యవర్గసమావేశం యీనెల 14 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు గుంటూరులో జిల్లాకమ్యూనిస్టు పార్టీ ఆఫీసులో జరుగుతుంది.

* * *

కైకలూరు తాలూకా 9 వ రైతు మహాసభ భైరవపట్నంలో ఏప్రిల్ 14 వ తేదీన జరుగుతుంది.

* * *

ద్వితీయ ఆంధ్రప్రదేశ్ సినిమా శ్రేష్ఠక మహాసభలు రాజమహేంద్రవరంలో ఏప్రిల్ 12,13,14, తేదీలలో జరుగుతాయి.

కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ

నర్సాపురం తాలూకాలో రు. 5000 లు వసూలు

పాలకొల్లు, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి మనుసరించి పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకాలో ఇప్పటికి 24 గ్రామములలో రు 5000 లు పార్టీ నిధి సేకరించారు. మరో రు 3500 లు వరకూ వాగ్దానాలు వున్నాయి.

ఇంతవరకు జరిగిన కృషి ఫలితాలు జూస్తే ప్రజలు కమ్యూనిస్టుపార్టీ యెడల ఆదరాభిమానాలతో చందాలు యిస్తున్నట్లు, కార్యకర్తలు, వాయకులు పట్టుదలతో తిరిగి ప్రజలను కలుసుకుంటే పార్టీ అప్పులభారం తొలగించుకోవడం యేమంత కష్టంకాదని స్పష్టపడుతున్నది. తాలూకాలో గతసంవత్సరం రు. 7000 లు వసూలైతే యీ సంవత్సరం అప్పుడే 5 వేలు తొక్కింది. 3500 వాగ్దానాలు వచ్చాయి. ఈ గ్రామాలలోనే మరో రు. 400 లు వచ్చే అవకాశాలున్నాయి. తాలూకాలో జాళ్ళపంట తరుణంలో మరో 15 గ్రామములలో రు. 1500 లు వసూలుచేసే అవకాశాలున్నాయి. పట్టుదలతో కృషిచేస్తే ఈ సంవత్సరం రు 10,000 లు తిక్కువ కాకుండా వసూలుచేయగలము.

తాలూకా నాయకత్వం, స్థానిక కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసిన గ్రామములలో అంచనాలనుమించి నిధి వసూలవుతున్నది. కొడమంచిలి గ్రామంలో గత సంవత్సరం 10 బస్తాల ధాన్యంవసూలుచేశారు. పార్టీ సభ్యులు కార్యకర్తలు రు. 400 వరకూ యిచ్చారు. (రాష్ట్రకమిటీ సమావేశ సందర్భంలో మరో రు. 400 లు యిచ్చారు.) ఈసంవత్సరం గ్రామంలో అందరిని కలుసుకోవాలని కుప్పలు నూర్చేటప్పుడు కళ్ళాలలోకి వెళ్ళి 20 బస్తాలు ధాన్యం వసూలు చేయాలని తీర్మానించుకున్నారు. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలలో పట్టుదలతో ప్రతీ కళ్ళంలోకి తిరిగారు. గ్రామం మొత్తంపై ఒక్కరు మినహా మిగిలిన వారంతా శక్తికొలదీ యిచ్చారు. మొత్తం 100 మంది రైతులవరకూ కలుసుకున్నారు. పార్టీకి దూరంగా ఉంటూవస్తున్న ఒక రైతు "మీరు గత సంవత్సరం యెందుకో రాలేదు. అందరితో బాటు నేనూ యిచ్చేవాడిని కదా. యిప్పటినా ప్రతి సంవత్సరం రండి" అని అరబస్తా ధాన్యం కొలిచాడు. కార్యకర్తలకంటే ఉత్సాహం ఆత్మవిశ్వాసం కలిగాయి. మొత్తం 23 బస్తాల ధాన్యం వచ్చింది. కార్యకర్తలు శక్తికొలది నిరుటివలెనే చందాలు యిచ్చి మొత్తం రు 1000 లు పూర్తిచేశారు.

ఇదే విధంగా కొడమంచిలి గ్రామంలో తాలూకా కౌన్సిల్ సభ్యుడు శ్రీ టి. చంటబ్బాయి పట్టుదలతో కార్యకర్తలను తీసుకొని కళ్ళాలలో ధాన్యంవసూలుచేశారు. ఈగ్రామంలో రైతాంగంలో పార్టీ చాలా బలహీనంగా వున్నది. అయినప్పటికి రైతాంగం ఉత్సాహంతో ధాన్యం యిచ్చారు. కొడమంచిలి ఆదర్శంతో పట్టుదలతో తిరిగి 16 బస్తాల ధాన్యం వసూలు చేశారు. ఈ సంవత్సరం రు. 200 కోటా తీసుకొని రు. 400 నిధిని సేకరించారు. ధాన్యం కిళ్లాలలో వసూలుచేసే పద్ధతి చాలా ఉపయోగకరంగా ఉన్నది. రొక్కం రూపంలో యిచ్చేదానికన్న రెట్టింపు, మూడు రెట్లు విలువచేసే ధాన్యం సంతోషంగా యిస్తున్నారు. ఇదే విధంగా ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని కలుసుకోవడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి.

నరిపల్లెలాగే గ్రామం చాలా చిన్నది. అంతా పేద రైతాంగం, కూలీలు. కార్యకర్తలు యింటింటికి తిరిగి పార్టీ నిధి వసూలుచేశారు. ప్రతి గృహస్థు 1 రూపాయి లగాయతు రు 0-2-0 వరకు యిచ్చారు. స్త్రీలలో తమవంతు కూడా యివ్వాలని ముందుకువచ్చారు. పురుషులు డబ్బులు యిస్తే గృహిణులు సోలెడు, తవ్వెడు చొప్పున బియ్యం యిచ్చారు. గ్రామం చిన్నదే అయినా మొత్తం రు 40 రొక్కం రు 23-2-0 వాగ్దానాలు వచ్చాయి.

తాలూకా కార్యవర్గం ఏప్రిల్ 4, 5 తేదీలలో సమావేశమై తాలూకాలో చందావసూళ్ళు సమీక్షించుకొని ఈ నెలాఖరుకి వాగ్దానాలు వసూలు చేయడం పూర్తిచేయాలని మేనెలలో దాళ్వా, వేసవిసగ పంటల తరుణంలో మిగిలిన గ్రామములలో వసూళ్ళు సాగించాలని, ఈ విధంగా తాలూకా మొత్తంపై రు 10,000/ లకు తక్కువ కాకుండా వసూలుచేసి అప్పులు, అలవెన్సు బాకీలు తీర్చి తాలూకాలో పార్టీకి ఆర్థిక సుస్థిరతను నెలకొల్పాలని నిర్ణయించుకొన్నది. ఇంతవరకు తాలూకాలో ఈ క్రింది గ్రామములలో యీ విధంగా వసూళ్లు, వాగ్దానాలు జరిగాయి.

పాలకొల్లు రు. 1200, రు. 1000, కొడమంచిలి 600-400, ఆచంట 850-750.88, చినమల్లం 179-53 42-34, కరుగోరుమిల్లి 71,129, వేవ 69.80, 135 20, అమ్మనబ్రోలు 187-200, పోడూరు 79-78, తాపవరం 62-63, వాలమర్రు 130-80, పెనుమదం 35-72.50, చింతపర్రు 50-66, యలమంచిలి 400-161, చించినాడ 159, పరిపల్లె 140-28.18, మొగల్తూరు 91-59, వెంప 60, తాళ్ళపట్నం 10, సీతారాంపురం 10, కలగంపూడి 10, నర్సాపురం 350-350, లంకలకోడేరు 100, ఎస్. చిట్టాల 100, వరిధవం 25-10, మొత్తం వసూలు రు. 4927 38, వాగ్దానాలు రు. 3600.

నడిరోడ్డు మైనుపద్ద

రెండవ దశం నిరాహార దీక్ష

గుంటూరు, ఏప్రిల్ 8

ఆంధ్ర సిమెంటు కంపెనీ కార్మికులలో 314 మందిని తొలగించినందుకు నిరసనగా నేడు 17 మంది పురుషులు, ముగ్గురు స్త్రీలు గల రెండవ దళం నడిరోడ్డు మైనుపద్ద నిరాహార దీక్ష ప్రారంభించారు.

అగ్నిప్రమాదం

నర్సాపురం, ఏప్రిల్ 6

నర్సాపురంలోని అజాద్ నగర్ ఏప్రిల్ 5 వ తేదీన మధ్యాహ్నం 4 గంటకు, అగ్నికి ఆహుతి అయినది. స్థానికయువకులు, పాలకొల్లు ఫైర్ సర్వీసువారు కలిసి అగ్నిని ఆర్పివేశారు. సుమారు రు. 2,000 లు ఖరీదుగల ఆస్తి నష్టమయినది.

ఆయిల్ కూల్డు
వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు
230 - 440 వోల్టులు. 1 - 3 ఫేజ్
3 సం॥ లు గ్యారంటీ



DEEPAK INDUSTRIES,
17 A A Sitafolwadi, Mazagaon
BOMBAY -10





ప్రపంచ వీరులు ఎన్నుకొనేది
ఫైర్‌స్టోన్
.... కనుక మీరున్నూ ఎన్నుకోండి

ఎందుచేతననగా - ప్రపంచమందలి ప్రాముఖ్య పోటీ పందెములందు, ఫైర్‌స్టోన్ టైర్లు, మెరిసెలలో నలుగురు. అదుపులపన్ను వేడికిన్ని ఒక్క చూపైనా పైరు చెడుకుండా నిలిచియుండుటలో ఏటేటా వాటి భద్రతను ఋజువుపుర్చినవి మీరుహూడా అదే భద్రతను, నమ్మకను పొందవచ్చును ఎందుచేతననగా. మీ కారును, అయ్యుండనే ఫైర్‌స్టోన్ టైర్లు పందెపు టైర్లవంటి అదే భద్రతా నిర్మాణ లక్షణములతో నిర్మించబడినవి. ఫైర్‌స్టోన్ టైర్లు పనినిబట్టి భద్రమైనవని ఋజువుపర్చబడినవి.

సదా హెచ్చుచున్నట్టి ఫైర్‌స్టోన్ పందెపు వీరుల జాబితాలో మిక్కీ తాంప్సన్ పేరు చేర్చబడినది. ఇతడు ఉటాహ్ యందలి డాన్నెవిల్లి సాల్టులేక్‌పై గంటకు 288 మైళ్ళను మించిన సగటు వేగమును చూపియున్నాడు.

Firestone
ఫైర్‌స్టోన్
న్యూఫీలక్స్ కాంపియన్ ట్యూబ్ రహితము లేక ట్యూబ్ సహితము





నాగా తిరుగుబాటు నేత ఫిజీలో అమెరికా చేరాడా?

భారత ప్రభుత్వానికి ధృవపడని వార్తలు అందాయని లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

నాగా తిరుగుబాటు నాయకుడు ఫిజీలో అమెరికా కార్యదర్శి విషయమై భారత ప్రభుత్వానికి ఖచ్చితమైన సమాచారం తెలియదని నేడు లోక్‌సభలో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ పాదత్ అలీ ఖాన్ చెప్పారు.

శ్రీ పి. సి. బోరా అడిగిన కొన్ని ప్రశ్నలకు పార్లమెంటరీ కార్యదర్శి జవాబు చెపుతూ ఫిజీ అమెరికాకు వెళ్లినట్లు కొన్ని అస్పష్టమైన వార్తలు భారత ప్రభుత్వానికి అందాయన్నారు. అయితే ఆ వార్తలు ఎంతవరకు నిజమో ప్రభుత్వం ఇంతవరకూ తెలుసుకోనలేక పోయిందన్నారు.

ఒక సభ్యుడు: పాకిస్తాన్ నుండి ఫిజీలో కార్మికులు వెళ్లిపోయారేమో పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకున్నారా?

శ్రీ నెహ్రూ: పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అలాంటి ప్రశ్నలను భారత ప్రభుత్వం అడుగలేదు. ఎందువల్లనంటే ఫిజీలో పాకిస్తాన్‌లో వున్నట్లు పాకిస్తాన్ కార్మికులు లేరు. ఇతర మార్గాలద్వారా సాధ్యమైనంతవరకూ ఫిజీను గురించిన సమాచారాన్ని సంపాదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

శ్రీ బ్రజరాజ్ సింగ్: ఫిజీలో అమెరికా వచ్చారేమో అమెరికా ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకోన్నారా?

శ్రీ నెహ్రూ: ఈ విషయాలను గురించి ఏ ప్రభుత్వాన్ని మేము అడుగలేదు. ఇతరమార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించడానికే భారత ప్రభుత్వం ప్రయత్నం చేసింది.

శ్రీ హేమ బారువా: ఫిజీలో పాకిస్తాన్ వెళ్లడానికి కచార్‌లోని కొంతమంది యూరోపియన్ యజమానులు సహాయం చేసిన మాటనిజమేనా? ఇందుకు సంబంధించిన పత్రాలను మణిపూర్ పోలీసులు పట్టుకొన్నమాట నిజమేనా?

ఈ ప్రశ్నకు తాను సమాధానమివ్వ దలచలేదని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

సైనూరు గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ నేడు సెలవుపాటు అమెరికా, యూరప్, ఆఫ్రికాల్లో పర్యటించి రావడానికి త్వరలోనే వెడుతున్నారు.

"సంస్థకు కావల్సింది సంఖ్యాబలం కాదు"

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

హైదరాబాద్, ఏప్రిల్ 8

కొడ్డు రవాణా కార్మికులలో జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు స్థాపించిన పోటీ యూనియన్ ప్రారంభోత్సవం నిన్న జరిగింది.

పకడ్బందీగా ఏర్పాటుచేసిన పోలీసు బందోబస్తు మధ్య, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉపన్యసించారు.

హైదరాబాద్ ఏ. యస్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సభకు వచ్చినవారిలో వందమంది కన్నా రోడ్డు ట్రాన్సుపోర్టు కార్మికులు లేరు.

సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, సంఘానికి కావలసింది సంఖ్యాబలం కాదని, పనిచేసే పద్ధతి ముఖ్యమనీ ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగులూ, డిపార్టుమెంటు కార్మికులకు చెందాల్సిందేనని, వారు తమ కిష్టాలను స్వేచ్ఛగా చెప్పుకోవచ్చునని, వారి సమస్యలను శ్రద్ధగా పరిశీలిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

కార్మికుల కోర్కెలను గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "దేవాలయంలో భక్తులు కోరినట్లుగా కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతూంటారనీ, వాని జేవుడే భక్తుల కోర్కెలను తీర్చలేకపోతున్నారనీ, అలాంటపుడు తమ ప్రభుత్వంమాత్రం యేం చేయగలుగుతుందని అన్నారు. (వి. వి.)

బొంబాయిలో ఎరువుల ఫ్యాక్టరీ

ద్వితీయ ప్రణాళికా కాలంలోనే నిర్మాణం ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ద్వితీయ ప్రణాళికా కాలంలోనే బొంబాయి రాష్ట్రంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని నిర్మాణాన్ని ప్రారంభించదలచామని నేడు లోక్‌సభలో వాణిజ్య, పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర తెలియజేశారు.

ఇతర ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణం విషయంలో వాటిని నెలకొల్పడానికి అనువైన ప్రదేశాలకోసం అన్వేషణ జరుగుతున్నదనీ, వాటి నిర్మాణాన్ని తృతీయ ప్రణాళికాకాలంలో తీసుకొంటామని ఆయన వివరించారు.

కొలంబోరాజ్యాధికారుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

కొలంబోరాజ్యాల అధికారుల సమావేశం సింహళంలో మే 18 తేదీన జరగాలని సింహళ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన భారత ప్రభుత్వానికి అందినదని నేడు లోక్‌సభలో విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ తెలిపారు.

శ్రీ రఘునాథసింగ్ అడిగిన ప్రశ్నకు శ్రీమతి మీనన్ జవాబు చెపుతూ తిరువాత జరుగబోయే కొలంబో రాజ్యాల ప్రధానమంత్రుల సమావేశానికి ఈ అధికారుల సమావేశం ప్రాతిపదికగా వుంటుందని తెలిపారు.

బాండుంగ్ రాజ్యాల ఆర్థిక మహాసభకు అవసరమైన ఏర్పాట్ల విషయమై కొలంబో రాజ్యాల మంత్రుల సమావేశంలో నిర్ణయం జరుగుతుందన్నారు.

విషమించుతున్న బర్మా రాజకీయ స్థితి

మాజీ ప్రధాని యూనూ ప్రకటన

రంగూన్, ఏప్రిల్ 8

ఇంతకుముందు అనుకున్నదానికంటె బర్మా రాజకీయపరిస్థితి ఇప్పుడు రోజు రోజుకు అధ్వాన్నమవుతూందని బర్మా మాజీ ప్రధాని యూనూ నేడిక్కడ అన్నారు.

తన నాయకత్వం క్రింద ఉన్న ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య సమితి జనాంతిక సమావేశంలో మాట్లాడుతూ, దేశమే మంచి స్థైర్యంగా పరిస్థితులను పరిష్కరించబూనుకోవాలని యూనూ అన్నారు.

శాంతియుత ప్రతిఘటనోద్యమంలో ప్రజలనువడపటానికి తాను సంసిద్ధంగా ఉన్నానని, దీనివలన ఉత్పన్నమయ్యే పరిణామాలన్నింటికీ తాము సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. అయితే సాయుధపోరాటంలో తమకు ఎప్పుడూ నమ్మకంలేదని అన్నారు.

రాజకీయ బైదీలను ప్రవాసానికి పంపే కాలాన్ని ద్వీపానికి వెళ్లడానికి కూడా సమితి సభ్యులు సంసిద్ధంగా ఉండాలని యూనూ హెచ్చరించారు.

అమెరికాలో ప్రపంచ మత వ్యవహారాల కాంగ్రెస్ జరుగనున్న సందర్భంలో యూనూ న్యూఢిల్లీ మీదుగా అమెరికా వెడతారు. ఢిల్లీలో ఆయన రెండురోజులు ఆగుతారు. లండన్‌లో కూడా కొద్దిరోజు ఆగుతారు.

ప్రస్తుత పరిస్థితులలో దేశం వదలి వెళ్ళడానికి తాము యిష్టంగా లేవనీ, అయితే అది మత వ్యవహారాలే గనుక తాము వెళ్ళడానికి నిర్ణయించామని యూనూ అన్నారు.

హిందూమహాసముద్రంలో అమెరికా నావల తిష్ఠ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

అమెరికా యుద్ధనావలు హిందూ మహాసముద్రంలో తిష్ఠవేసినందుకు భారతదేశం తన తీవ్ర అసమ్మతిని తెలియజేయాలని కాంగ్రెసుసభ్యుడు శ్రీ జోకిం ఆల్వా నేడు లోక్‌సభలో మాట్లాడుతూ అన్నారు

రక్షణ మంత్రిత్వశాఖ పద్దులపై నేడు లోక్‌సభలో ప్రారంభమైన చర్చ సందర్భంలో శ్రీ ఆల్వా ప్రసంగిస్తూ హిందూమహాసముద్ర భద్రతనుగురించి ఆందోళన వెలిబుచ్చి హక్కు ఈ సభవారికి గలదని అన్నారు.

హిందూమహాసముద్ర ప్రాంతాన్ని మనం శాంతిమయంగా కాపాడుకోవాలి.

"హిందూమహాసముద్రంలో ప్రవేశించే హక్కు అమెరికా యుద్ధనౌకలకు ఎంతమాత్రం లేదు. ఈ విషయాన్ని మనం వారికి, ప్రపంచానికి కూడా స్పష్టం చేయవలసి వుంది.

మన ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే గాక మన పొరుగు దేశాలైన బర్మా, సింహళ దేశాల ప్రయోజనాల దృష్ట్యా కూడా హిందూమహా సముద్ర ప్రాంతాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనపై వుంది. ఆ ప్రాంతంలో విదేశ నావలుండటం ఆసియాలో శాంతికే ప్రమాదకరం. బ్రిటిష్‌వారు వైదొలగిన తరువాత ఏర్పడిన "శూన్యత"ను నింపాలనేది అమెరికా విధానమైనట్లు కనబడుతున్నదని" శ్రీ ఆల్వా అన్నారు.

మోటారు ట్రక్కులను నిర్మించడానికి రక్షణ మంత్రిత్వశాఖవారు తీసుకున్న చర్యలను ఆయన అభినందించారు.

డాక్టర్ డి. యస్. రాజు (కాంగ్రెస్-ఆంధ్రా) మాట్లాడుతూ యిటీవల జరిగిన పాక్-అమెరికన్ సైనిక సంధిపట్ల తన ఆందోళనను వెలిబుచ్చారు. ఈ పరిస్థితులలో రక్షణ బడ్జెట్‌ను తగ్గించుకోవడం వివేకవంతం కాగలదా అని ప్రశ్నించారు

జనసంఘ సభ్యుడు శ్రీ అటల్ బిహారీ మాట్లాడుతూ పాకిస్తాన్ అమెరికా సాయంతో జరుపుతున్న యుద్ధసన్నాహాలను పేర్కొన్నారు. గోవాలో పోర్చుగీస్‌వారి చర్యలు, మాల్దీవులలో బ్రిటిష్ యుద్ధ కేంద్రాలు, టిబెట్‌లో యిటీవల జరిగిన ఘటనలు - ఇవన్నీ భారతదేశ రక్షణకు ప్రమాదకరంగా వున్నాయన్నారు. దేశాన్ని సైనికంగా తయారుగా వుంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఇరాక్ నూనె గనులను జాతీయం చేస్తారా?

కైరో, ఏప్రిల్ 8

ఇరాక్ తన దేశంలోని నూనె గనులను జాతీయం చేయవలచిందన్న విషయం తమ కేమీ తెలియదని అరబ్ లీగ్ పెట్రోలియం బ్యూరో డైరెక్టరు నే డిక్కడ తెలియజేశారు.

ఇరాక్ పెట్రోలియం కంపెనీ నడుపుతున్న నూనెగనులను ప్రస్తుతం జాతీయం చేసే సమస్య లేదని ఇరాక్ ఆర్థికమంత్రి ఇబ్రహీం కుబ్బీ బాగ్దాద్‌నుండి ప్రకటించారు.

సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఏప్రిల్ 11 వ తేదీ వుదయం 8 గంటలనుండి సత్తెనపల్లిలో జరుగుతుంది; శ్రీ కొల్లా వెంకయ్యగారు సమావేశంలో పాల్గొంటారు.

టిబెట్ సమస్యపై పాకిస్తాన్ వంతపాట

అగ్నేయాసియా కూటమి సమావేశంలో పాక్ విదేశాంగమంత్రి

వెల్లింగ్టన్, ఏప్రిల్ 8

టిబెట్ తిరుగుబాటును చైనాప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణచివేసిందనీ, ఆ ప్రాంతంలోని అన్ని రాజ్యాలకు టిబెట్ పరిస్థితులు ఉపద్రవకరంగా తయారయ్యాయనీ పాక్ విదేశాంగమంత్రి మంజూర్ కాదిర్ నేడిక్కడ ఆగ్నేయాసియా కూటమి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

విరాసలో కాశ్మీర్ సమస్యను అనేక సంవత్సరాల క్రితం ఎత్తివప్పటికి యింతవరకు ఏమీ ఫలితం లేదనీ, అందుచేత టిబెట్ సమస్యను విరాసకు పంపితే అందువలన ఏమీ ప్రయోజనం ఉండదని కాదిర్ అన్నట్లు తెలుస్తోంది.

కూటమి ప్రాంతంలోని పరిస్థితులను పాక్ విదేశాంగమంత్రి కాదిర్ వివరిస్తూ పాక్, భారతదేశ సంబంధాలను ముఖ్యంగా కాశ్మీర్ సమస్యను ప్రస్తావించారు.

కాశ్మీర్ సమస్యలో భారతదేశం జరిపింది అక్రమాలు దురాక్రమణచర్యయేనని, అందుచేత దీనిని కూటమి ప్రాంతంలో దురాక్రమణచర్యగా ఎందవలసి ఉంటుందనీ ఆయన అన్నారు.

కాలువనీటి సమస్యను, సరిహద్దు సంఘటనలను కూడా కాదిర్ ప్రస్తావించారు.

భారత సైనికులు పాక్ భూభాగంపై తరచు కాల్పులు జరుపుతుంటారనీ, దురాక్రమణ కిది ఉదాహరణ అనీ కాదిర్ అన్నారు. పాక్ విదేశాంగమంత్రి టిబెట్ సమస్యపై వ్యాఖ్యానించారు.

టిబెట్‌లో జరిగిన తిరుగుబాటును చైనా అధికారులు నిర్దాక్షిణ్యంగా అణచివేశారనీ, కమ్యూనిస్టు కార్యకలాపాల్లో టిబెట్ జాతీయులను ఇరికించడానికి యత్నించారనీ పాక్ విదేశాంగమంత్రి చెప్పినట్లు తెలుస్తోంది.

టిబెట్ పరిస్థితి ఆ ప్రాంతంలోని అన్ని రాజ్యాలకు ప్రమాదకరంగా పరిణమించిందని కాదిర్ కూడా అన్నారు.

అగ్నేయాసియా కూటమి

వెల్లింగ్టన్, ఏప్రిల్ 8

అగ్నేయాసియా కూటమిలోని ఆసియా రాజ్యాలకూ, పశ్చిమ రాజ్యాలకు మధ్య కూటమి ఏవిధంగా పని చేయాలనే విషయమై అభిప్రాయ భేదాలు ఏర్పడినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.

అగ్నేయాసియా కూటమిని ఒక సహాయ సంస్థగా చేయాలని పాకిస్తాన్, ఫిలిప్పైన్, థాయిలాండ్ దేశాలు కోరుతున్నాయి. అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లు "ఇంతవరకు ఇచ్చిందిచాలు ఇంకా సహాయం ఏమిటు"నే ధోరణిలో ఉన్నాయి.

అగ్నేయాసియా కూటమి అంటే కేవలం చైనా సందులకు సంబంధించినది తప్పితే వేరేమీ కాదని భారతదేశం, ఇండోనేషియా, బర్మాలు విమర్శించుకున్నాయనీ, అందుచేత కూటమిలోని పశ్చిమరాజ్యాలు, నిశ్చయమైన సహాయం ఏదైనా చేస్తే ఈ విషయం కొంత తగ్గుతుందనీ, ఆసియా ప్రజాభిప్రాయం కూటమికి అనుకూలంగా తయారవుతుందనీ ఆసియా రాజ్యాల వాదన. ఇందులో ఐర్లాండ్ ఎక్కువ పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తోంది.

స్టాండర్డ్ వాక్యూమ్ కంపెనీ లెక్కలు

"అమాంబాపతు" ఖర్చు క్రింద రు. 50 లక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

స్టాండర్డ్ వాక్యూమ్ రిఫైనరీ కంపెనీవారు 1957 సంవత్సరానికి ప్రకటించిన తమకంపెనీ జమా ఖర్చులలో 50 లక్షల రూపాయలకు పైగా "అమ్మాంబాపతు" ఖర్చుల క్రింద వుల్లంటి వివరణ లేకుండా మూసెట్టిన విషయం నిజమేనని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారి ప్రశ్నకు సమాధానంగా వాణిజ్యమంత్రి శ్రీ కనుంగో తెలియజేశారు.

శ్రీ నాగిరెడ్డి: అమొత్తం భారతదేశం వెలుపలికి తరలించి ఇడిందా?

మంత్రి శ్రీ కనుంగో: లేదు. అందులో కొంతభాగమే - దాదాపు 27 లక్షల రూపాయలవరకూ మాత్రమే బైటికి పంపించడానికి వీలైనది.

బిరో ప్రశ్నకు ఆయన జవాబు చెపుతూ కంపెనీల చట్టంక్రింద అమాంబాపతు ఖర్చులను వివరించనవసరంలేదన్నారు. అందువలన ఆ కంపెనీపై ఎలాంటి చర్యలను తీసుకోదలచలేదన్నారు.

పొదిలి తాలూకాలో నిధివసూళ్ళకార్యక్రమం

మునగపాడు, ఏప్రిల్ 8

నెల్లూరు జిల్లా పొదిలితాలూకా కమ్యూనిస్టు కార్యకర్తలు సమావేశం ఏప్రిల్ నెల 3, 4 తేదీల్లో మునగపాడు గ్రామములో జరిగింది. రెండురోజుల సమావేశం అనంతరం, తాలూకాలో 42 గ్రామాలలో రు 4000 లు, మేనెలాఖరుకు రెండు దళాలుగా ఏర్పడి వసూలు చేయాలని, శాసనసభ్యులు శ్రీ కాశిరెడ్డిగారు రెండుదళాలకు సహకరించాలని, నిర్ణయం తీసుకొని చాల వుత్సాహంగా వసూళ్ళు పూనుకున్నారు.

హిందూ కేబుల్స్ ఎల్లప్పుడు కోరండి



డిస్ట్రిబ్యూటర్లు కావలెను
సోల్ సెల్లింగ్ ఏజెంట్లకు వ్రాయండి:
PARIKH BROS,
177, Manhar Building,
Lohar Chawl — Bombay - 2

సాతెవారి సాల్‌టెక్స్ బిస్కట్లు

తేలికైనవి, కరకరలాడుతూ రుచిగా ఉంటాయి. సాతెవారి సాల్‌టెక్స్ బిస్కట్లు వేడి లేక చల్లని పానీయముతో దేనితోనైనా తినుటకు ఎంతో బాగుంటాయి.

మంచి మరియు రుచికరమైనవి...



నేడే కొన్నిటిని రుచి చూడండి!

సాతెబిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి
పూనా - 2

త్వరలో విడుదల!



సంపాదకవర్గం: కొటారు రామచంద్రరావు, (అధ్యక్షులు) కాళ్ళకూరి నారాయణరావు, పేరుపోతు బలరామయ్య, విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాళ్ళకూరి నారాయణరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ.

విశాలాంధ్ర

వికారి నామ సంవత్సర
చాంద్రమాన చైత్రమాసం
శుద్ధ తదియ మ. 1_22
కృత్తిక రా. 2_27